VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శనివారం 05.09.2026

సంపుటి : 09 సంచిక : 87 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

## తెలంగాణలో కొత్తగా చేయూత పింఛన్లు

- ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు సమయంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు క్లారిటీ ఇచ్చారు.ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువీకరణ పత్రం కావాలి..

2

### డిసెంబర్ 2027 నాటికి కొడంగల్ నియోజకవర్గంలో

# ప్రతి ఊరు, తండాకు రోడ్డు ఉండేలా చర్యలు తీసుకోవాలి

- సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు అభివృద్ధికి 4వేల ఎకరాల భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి
- హెచ్ఎండిఏ రేడియల్ రోడ్డు పనులు నవంబర్ 1 నుండి ప్రారంభం అయ్యేలా చూడాలి
- అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**కొడంగల్ వెలుతురు సెప్టెంబర్ 04:**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన నాణ్యతతో నిర్ణత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజజవర్గంలోని హకీంపేటలో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి పనులపై రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.జులై 21న నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటి వరకు పూర్తి చేసిన లక్ష్యాల పై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు హకీంపేటలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఇరిగేషన్, హెచ్ఎండిఏ (రేడియల్ రోడ్డు ), టి జి ఐ ఐ సి (ఇండస్ట్రియల్ ఎస్టేట్), ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, టీజీ డబ్ల్యు ఐ డి సి, ఆర్ టి సి, హౌసింగ్, వ్యవసాయము , ఉద్యాన శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పర్యాటక శాఖల పై సంబం ధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికా రులు తమ శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ముందుగా ఇరిగేషన్ శాఖపై సమీక్ష నిర్వహించారు.

▶ మిగతా 2లో

## కేబినెట్‌లోకి రాములమ్మ..!?

- మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు
- సుముఖంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం!

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా



సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నా రు. దీంతో సురేఖ స్థానంలో మరో మహిళా నేతకు మంత్రివ ర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరపున పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. విజయశాంతికి అవకాశంఇవ్వాలనే ఆలోచన రాష్ట్ర నాయ కత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది.

## సోషల్ మీడియా పోస్టులతో మాకు సంబంధం లేదు

- సోషల్ మీడియా వేదికలపై కొండా సురేఖ ఆగ్రహం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం

- పార్టీలో అందరి గమ్యం ఒక్కటే.. వ్యక్తిగత విభేదాలకు తావులేదు
- ప్రజా సంక్షేమం, యువతకు ఉపాధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- 80 వేల పుస్తకాలు చదివి కట్టిన ప్రాజెక్టు ఎందుకు కుంగింది?
- నీళ్లు గ్రావిటీతో వస్తే.. పంపులు ఎందుకు
- కేసీఆర్ సన్న వడ్లు పండించాలన్నారు.. ఫామ్‌హౌస్‌లో దొడ్డు వడ్లు పండించారు
- రైతులకు బీఆర్ఎస్ ఒకటి చెప్పి.. ఆచరణలో మరోటి చేసింది
- శక్తి మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, వెలుతురు సెప్టెంబరు 4:**

కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరి లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమేనని శక్తి మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. వ్యక్తిగత విభేదాలు, రాజకీయ భేదాలకు తావులేకుండా పార్టీని బలోపేతం చేయడం, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ అందరి గమ్యమని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో పార్టీ



ప్రయోజనాల కోసం అందరితో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు.మంచిర్యాల జిల్లాలో శుక్రవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి.. జగన్‌మోహన్‌రావు నివాసంలో మీడియాతో మాట్లాడారు.

▶ మిగతా 2లో

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

సమాజ నిర్మాణంలో, దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేస్తూ, జ్ఞానాన్ని పంచుతూ, మంచి పౌరులుగా తీర్చిదిద్దే గురువులు సమాజానికి మార్గదర్శకులని మహేష్ కుమార్ గౌడ్ గారు పేర్కొన్నారు. ఒక వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రభావం చూపే వ్యక్తి ఉపాధ్యాయుడేనని అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం భారతీయ సం స్కృతిలో గురువుకు ఉన్న




విశిష్ట స్థానం తెలియజేస్తుందని పేర్కొ న్నారు.తెలంగాణ రా ష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు అన్ని వి ద్యాసంస్థల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాల పెంపునకు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.ఈ ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి గురువుకు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు తెలియజేశారు.

## సమ్మక్క సాగర్‌కు త్వరగా ఎన్ఓసీ ఇవ్వాలి

- ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లకు పూర్తి పరిహారం చెల్లిస్తామని హామీ
- అవసరమైతే పరిహార నిధులను ముందుగానే జమ చేసేందుకు తెలంగాణ సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతోపాటు మరో 30 వేల ఎకరాలకు సాగునీరు
- ఛత్తీసగఢ్ సీఎం విష్ణు దేవ్ సాయితో న్యూఢిల్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ



**న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 4:**

10

## ఇతర పార్టీల నాయకులతో నిండిన బీఆర్ఎస్.. కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అనడం హాస్యాస్పదం



10

- అన్ని పార్టీల నుంచి నాయకులను చేర్చుకుని బీఆర్ఎస్ నానాజాతి సమితిగా మారింది
- కేసీఆర్ రాజకీయ ప్రస్థానం ఎక్కడ ప్రారంభమైందో కేటీఆర్ గుర్తు చేసుకోవాలి
- ప్రజలకు మేలు జరుగుతుంటే ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ రాజకీయాలు
- వ్యక్తిగత దూషణలు, కించపరిచే పోస్టర్లను సహించేది లేదు: మంత్రి సీతక్క

**ములుగు, వెలుతురు సెప్టెంబర్ 4:**

## ఎడ్యుకేషన్ హబ్ లో అన్ని నిర్మాణాల విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండొద్దు
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హకీంపేట వెలుతురు సెప్టెంబర్ 04:**

సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. మొదటగా ఎడ్యుకేషన్ అబులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల, వెటర్నరీ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఫిజియోథెరపీ, పారామెడికల్, ఇంజనీరింగ్ కళాశాల, 400 పడకల ఆసుపత్రితో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలు, హాస్టల్ భవన సముదాయాలను ఒక్కొక్కటిగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నిర్మాణ నాణ్యత విషయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల నిర్మాణ విషయంలో రాజీ పడొద్దని, వర్షాల సమయంలో నీరు నిలువ ఉండకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ను ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని ఒడిసి పట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించేలా ప్రణాళి కలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉన్నతాధికారులతో అక్కడే సమీక్ష సమావేశం నిర్వహించి కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధి పనుల



పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, తాండూరు, పరిగి ఎమ్మెల్యేలు బియ్యని మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

## లాక్రోస్ విజేతలను ఘనంగా సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



- ఒక్కొక్కరికి 25వేల రూపాయల నగదు బహుమతి
- ప్రయాణ ఖర్చులకు 1,76,000 రూపాయలు అందించిన మంత్రి
- క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుంది.


**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

2

## సురేఖను తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వం

- రాజగోపాల్‌రెడ్డిని కూడా బీఆర్ఎస్‌లోకి తీసుకోం
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 04:**



మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

10

# సోషల్ మీడియా పోస్టులతో మాకు సంబంధం లేదు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు. గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది. కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

# తెలంగాణలో కొత్తగా చేయూత పింఛన్లు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

గీత కార్మికులకు ఆబ్కారీశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకున్నా ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు.దివ్యాంగులకు సదరం, యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ ఏడీ ధ్రువీకరణ పత్రం ఉండాలి. దరఖాస్తు సమయంలో ఈ ధ్రువీకరణ పత్రం లేకపోయినా పర్లేదని.. పరిశీలన సమయంలో మాత్రం సమర్పించాలని సూచించారు. గతంలో పింఛన్లు వచ్చి, ఆ తర్వాత ఆయా కారణాలతో ఆగిపోయిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. పరిశీలన సమయంలో మాత్రం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును కూడా పొడిగించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేయని చాలామంది ఉన్నారు.. వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 30 వరకు మొత్తం 4.34 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా 2.64 లక్షల మంది వితంతువుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో మరో 50వేలకుపైగా దరఖాస్తులు వస్తాయని అచంనా వేస్తున్నారు,

# ఫుకెట్-ఢిల్లీ విమానంలో ప్రమాదం..

- డ్రగ్స్ తీసుకున్న పైలట్‌పై ఎయిరిండియా వేటు

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 04:**

విమాన ప్రయాణికుల భద్రతను ప్రమాదంలోకి నెట్టిన ఓ పైలట్‌పై ఎయిర్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. మాదకద్రవ్యాల (సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్) పరీక్షలో పాజిటివ్‌గా తేలడంతో పైలట్-ఇన్-కమాండ్ (పీఐసీ)ని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించినట్లు శుక్రవారం ప్రకటించింది. ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలో తీవ్రమైన ఘటన చోటుచేసుకున్న అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఈ విషయం బయటపడింది. భద్రతా నిబంధనల ఉల్లంఘన విషయంలో తమది "జీరో-టాలరెన్స" విధానమని ఎయిర్ ఇండియా ప్రతినిధి స్పష్టం చేశారు. "ఫుకెట్-ఢిల్లీ విమాన పైలట్ మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలారు. భద్రత, ఫిట్‌నెస్ లేదా ఇతర నియంత్రణ నిబంధనల ఉల్లంఘనను ఏమాత్రం సహించబోము. ఈ కారణంగా ఆ పైలట్ సేవలను తక్షణమే రద్దు చేశాం" అని ఆయన తెలిపారు. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక దర్యాప్తు నివేదికను విడుదల చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పైలట్ డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా తేలడం తీవ్రమైన ఆందోళన కలిగించే అంశమని, దీనిపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఏఐబీ తన నివేదికలో సిఫారసు చేసింది. వివరాల ప్రకారం, ఆగస్టు 4న 137 మంది ప్రయాణికులు, ఆరుగురు క్యాబిన్ సిబ్బంది, ఇద్దరు పైలట్లతో కలిపి మొత్తం 145 మందితో ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం (ఏఐ-2379) ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. విమానం ఒడిశా గగన తలంలో 36,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా, దానిలోని మూడు హైడ్రాలిక్ వ్యవస్థలు ఒకేసారి విఫలమయ్యాయి. దీంతో విమానం అదుపుతప్పి ఒక్కసారిగా 372 అడుగులు పైకి వెళ్లి, ఆ తర్వాత 292 అడుగులు కిందికి వచ్చేసింది. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఘటన అనంతరం ఢిల్లీలో ఇద్దరు పైలట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో ఇద్దరికీ నెగెటివ్ రాగా, మాదకద్రవ్యాల పరీక్షలో పీఐసీకి "నాన్-నెగెటివ" ఫలితం వచ్చింది. అనంతరం నిర్ధారణ కోసం ఇద్దరి రక్త నమూనాలను ల్యాబొరేటరీకి పంపగా, పీఐసీ డ్రగ్స్ తీసుకున్నట్లు మరోసారి నిర్ధారణ అయింది. కో-పైలట్ ఫలితాలు మాత్రం నెగెటివ్‌గా వచ్చాయి. ఈ ఘటనపై సాంకేతిక, ఇతర అంశాలపై ఏఏఐబీ పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగిస్తోంది. విమానం బయలుదేరే ముందు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సమస్యలు లేవని నివేదిక పేర్కొంది.

# కేబినెట్‌లోకి రాములమ్మ..!?

తెలంగాణ రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్ నేతగా విజయశాంతి గుర్తింపు పొందారు. గతంలో బీఆరఎస్‌లో ఎంపీగా పనిచేసిన ఆమెకు ఆ పార్టీ రాజకీయాలు, నేతల వ్యవహారశైలిపై మంచి అవగాహన ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆరఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో విజయశాంతి వంటి బలమైన వాయిస్ కేబినెట్‌లో ఉంటే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వగల నేతగా ఆమెను పరిగణిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవిపై చర్చల నేపథ్యంలో విజయశాంతి ఢిల్లీకి వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ పెద్దలను కలిసి తన రాజకీయ భవిష్యత్తు, మంత్రి పదవిపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. పార్టీపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయకుండా.. అప్పుడప్పుడు రాజకీయ అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఆమెకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమైన స్వరం లభిస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నింటికంటే ఆసక్తికరంగా.. విజయశాంతి కేబినెట్‌లో చేరితే హోంశాఖ కావాలని కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు కేబినెట్‌లోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను తీసుకునే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కేబినెట్‌లో రెండు ఖాళీలు ఉండగా.. తాజాగా కొండా సురేఖ బర్తరఫ్‌తో మొత్తం ఇద్దరు లేదా ముగ్గురు కొత్త ముఖాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్ మంత్రుల శాఖలను మార్చే అవకాశాలపై కూడా కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విజయశాంతికి నిజంగానే మంత్రి పదవి దక్కుతుందా.. దక్కితే ఆమె కోరుకుంటున్న హోంశాఖనే కేటాయిస్తారా.. అనే అంశాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# డిసెంబర్ 2027 నాటికి కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి ఊరు, తండాకు రోడ్డు ఉండేలా చర్యలు తీసుకోవాలి

అంతకుముందు హకీంపేటలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఇరిగేషన్, హెచ్ఎండిఏ (రేడియల్ రోడ్డు ), టి జి ఐ ఐ సి (ఇండస్ట్రియల్ ఎస్టేట్), ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, టీజీ డబ్ల్యు ఐ డి సి, ఆర్ టి సి, హౌసింగ్, వ్యవసాయము మరియు ఉద్యాన శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పర్యాటక శాఖల పై సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ముందుగా ఇరిగేషన్ శాఖపై సమీక్ష నిర్వహించారు.మక్తల్, నారాయణపేట,కొడంగల్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంబదించి ఫేజ్ 1,2,3 కలిపి సమాంతరంగ పనులు నిర్వహించాలని,ఎట్టి పరిస్థితిలోను ఆలస్యానికి తావు ఇవ్వొద్దని, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఏ నెలకు ఆ నెల లక్ష్యాలు నిర్దేశించుకొని పూర్తి చేయాలి.నిధులు లేని కారణంగా పనులు ఆగిపోయాయని వినపడవద్దని,నిధులు ఎప్పటికప్పుడు విడుదల అయ్యేవిధగా చూడాలని ఆర్థిక శాఖ కార్యదర్శిని ఆదేశించారు.భూసేకరణ పారదర్శకంగా నిబంధనల ప్రకారం జరిగే విధంగా చూడాలి.భూత్పూర్ రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించడం జరిగిందని, దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఫేజ్ 2 కు సంబంధించి గ్రావిటి కేనాల్ పనులకు త్వరగా టెండర్ పిలవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మూడు ఫేజ్ లకు కలిపి 1053 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఏమయినా ఇబ్బందులు వస్తే వెంటనే దృష్టికి తీసురావాలని సూచించారు.

**హెచ్. యం. డి. ఎ రేడియల్ రోడ్డుపై సమీక్షలు**

రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట 81 కిలో మీటర్ల రోడ్డుకు సంబంధించి భూసేకరణ పెండింగ్ పెట్టవద్దని, త్వరగా భూసేకరణ చేసి త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ అధికారులు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి అయ్యేవిధంగా చూడాలి. అక్టోబర్ చివరికల్లా అన్ని పూర్తి చేసుకొని నవంబర్ 1 నుండి రోడ్డు పనులు ప్రారంభించి 18 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఏమాత్రం తేడాలు వచ్చిన చర్యలు తప్పవని హేచ్చరించారు.

**కొడంగల్ నియోజకవర్గంలో సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టుపై సమీక్ష**

కొడంగల్ నియోజకవర్గం లో సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు అభివృద్ధికి 4000 ఎకరాల భూసేకరణ త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూడాలి. ఇప్పటికే జరిగిన భూసేకరణలో ఆక్రమణలు జరుగకుండా ఫెన్సింగ్ వేసి పోలీస్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. పరిశ్రమలు వచ్చే విధంగా అక్టోబర్ లో పారిశ్రామిక ఎక్స్పోజర్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయాలి. అదేవిధంగా వ్యవసాయ ఎక్స్పోజర్ సైతం ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసువాలి. హౌజింగ్ లే అవుట్ పూర్తి చేసి మోడల్ ఇళ్లు నిర్మించి లబ్ధిదారుకు చూపించాలి. ఆధునిక సాంకేతికతతో ఇళ్ళు నాణ్యతతో త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

**రోడ్లు భవనాల శాఖపై సమీక్ష**

నియోజకవర్గంలోని ఏ ఒక్క తాండాకు రోడ్డు లేదని ఫిర్యాదు రాకూడదని ప్రతి తాండాకు రోడ్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. డిసెంబర్ 2027 లోగ నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించారు. దౌల్తాబాద్ అంబేద్కర్ విగ్రహం నుండి చంద్రవంచ గుండా మహబూబ్ నగర్ చించొలి అలిపే రోడ్డును విస్తరించి డబుల్ రోడ్డు చేయాలని ఆదేశించారు. వాగుల మీద నాన్యమైన



వంతెనలు నిర్మించాలి.

**పబ్లిక్ హెల్త్ పై సమీక్ష**

మున్సిపాలిటీల్లో అక్కడక్కడా తవ్వేసి వదిలిపెడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలా జరుగకుండా పనులు నాణ్యతతో పూర్తి చేయాలి. కొడంగల్ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం పనులు సకాలంలో పూర్తి చేయాలని అదేవిధంగా రోడ్డువిస్తరణ పనులు సైతం నిర్ణత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ 2.0 కింద తాగు నీరు పనులు త్వరగ పూర్తి చేయాలి. మద్దూరు మున్సిపాలిటీ లో రోడ్డు విస్తరణ, డ్రైన్ పనులు నిర్ణిత గడువులో పూర్తి చేయాలి. కొడంగల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటి పరిధిలో మౌలిక వసతులు నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలి. పోతిరెడ్డి పల్లి నుండి సంపల్లి వరకు రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో తాండూరు శాసన సభ్యులు బి.మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, నారాయణపేట కలెక్టర్ ప్రియాంక, ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్,ఆయా శాఖలా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని, ఇందుకోసం రూ.23 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.గత పదేళ్లలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా యువతకు నూతన నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందని వివేక్ వెంకటస్వామి అన్నారు. కృత్రిమ మేధ సహా ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ ఇచ్చి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని, పాలిటెక్నిక్ కళాశాలల అభివృద్ధికి రూ.800 కోట్లు ఖర్చు చేయనున్నామని తెలిపారు.పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ అవకాశం కొనసాగుతుందని, ఇందుకు ఈసెట్ పరీక్ష ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఫీజులు పెంచబోమని తెలిపారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు రూ.2,500 స్టైపెండ్ అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్త కరిక్యులం అమల్లోకి వచ్చినా.. పాత కరిక్యులం కొనసాగుతుందని, విద్యార్థులు తమకు నచ్చిన విధానాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. లెక్చరర్లకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి ఉద్యోగ భద్రత, జీతాలు, ప్రమోషన్లను ప్రభుత్వం పరిరక్షిస్తుందని హామీ ఇచ్చారు.ఇటీవల జపాన్ పర్యటనలో అక్కడి పారిశ్రామిక సంస్థలు.. ఇంజినీర్లు, డిప్లొమా హోల్డర్లకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపాయని మంత్రి వెల్లడించారు. తెలంగాణ యువతకు అవసరమైన నైపుణ్యాలు, శిక్షణ అందిస్తే పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అక్కడి సంస్థలు చెప్పాయని తెలిపారు. ప్రత్యేక నైపుణ్యాలు సాధించిన యువతకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వార్షిక వేతనాలు పొందే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మంత్రి అన్నారు. 2019లో కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో సారు.. కారు.. పదహారు అంటూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తే బీఆర్ఎస్ ఏడు స్థానాలు కోల్పోయిందని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓటమి పాలైందని చెప్పారు. అనంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో పాటు సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఓడిపోయిందని, ప్రజలు వరుస ఎన్నికల్లో ఆ పార్టీ నాయకత్వానికి తీర్పు ఇస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, కమీషన్ల వ్యవహారాలు ప్రజలకు తెలిసిందేనని మంత్రి అన్నారు. రూ.20 వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ.. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అన్నారు. ఈ భారమంతా రాష్ట్రంపై పడిందని, రూ.8 లక్షల కోట్ల అప్పుల నేపథ్యంలో ఏడాదికి రూ.60 వేల కోట్ల వరకు వడ్డీ చెల్లించాల్సి వస్తోందన్నారు.రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మంత్రి అన్నారు. సన్న వడ్లు మాత్రమే పండించాలని రైతులకు చెప్పిన కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం దొడ్డు వడ్లు పండించారని అన్నారు. ప్రజలకు ఒకటి చెప్పి ఆచరణలో మరొకటి చేయడం బీఆర్ఎస్ నాయకుల విధానమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి పాలనలోనే కుంగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన పోచంపాడు, శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టుల్లో ఎక్కడైనా ఇలాంటి పరిస్థితి వచ్చిందా? అని ప్రశ్నించారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడానికి కారణమేంటో బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం నుంచి 120 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, అందులో 60 టీఎంసీలను తిరిగి వదిలేశారని మంత్రి తెలిపారు. ఎగువ నుంచి గ్రావిటీ ద్వారా నీరు వచ్చే పరిస్థితుల్లోనూ నీటిని ఎత్తిపోసి వృథా చేశారని ఆరోపించారు. దీనివల్ల సుమారు రూ.3 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై పడిందన్నారు. ఇప్పుడు ఎల్‌నినో ప్రభావం ఉందంటూ కేటీఆర్, హరీశ్‌రావు కన్నెపల్లి పంపులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారని, నీరు సహజంగా వస్తుంటే మళ్లీ పంపులు ఎందుకు ప్రారంభించాలని ప్రశ్నించారు.అప్పట్లో కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని బీఆర్ఎస్ నాయకులు గొప్పగా చెప్పుకున్నారని మంత్రి గుర్తుచేశారు. 80 వేల పుస్తకాలు చదివి నిర్మించిన ప్రాజెక్టు అయితే.. కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లాకు రావాల్సిన డీఎంఎఫ్‌టీ నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల ప్రాంతాలకు మళ్లించారని మంత్రి అన్నారు. ఈ నిధుల మళ్లింపుపై మాజీ మంత్రి హరీశ్‌రావు మంచిర్యాల ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ డీఎంఎఫ్టీ నిధులను జిల్లాలోనే వినియోగించి ఉంటే మంచిర్యాల మరింత అభివృద్ధి చెందేదన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉందని, జపాన్, కొరియా వంటి దేశాల్లోనూ వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను ఏ ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ నియంత్రించలేవని, వాటిని రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదన్నారు.అనంతరం మందమర్రిలోని జర్మన్ భాషా శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి.. జర్మన్ భాష నేర్చుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా జర్మన్ భాష నేర్చుకున్న వారికి.. టాంకాం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# లాక్రోస్ విజేతలను ఘనంగా సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్-2026లో భారత మహిళా జట్టు కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన బీసీ గురుకుల విద్యార్థినులు పి. గోపిక, సంగీతలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సత్కరించి అభినందించారు.అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టులో ఆడి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, బీసీ గురుకులాలకు ఖ్యాతి తీసుకువచ్చిన విద్యార్థినులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సత్కరించారు. తృతీయ బహుమతి సాధించి దేశ ప్రగతిని చాటినందుకు విద్యార్థులకు 25వేల రూపాయల నగదు బహుమతి, వారి ప్రయాణ ఖర్చులకు 1,76, 00రూపాయలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారులతో పోటీపడి భారత మహిళా జట్టు కాంస్య పతకం సాధించగా, అందులో బీసీ గురుకుల విద్యార్థినులు గోపిక, సంగీత భాగస్వామ్యం కావడం తెలంగాణకు గర్వకారణమన్నారు.



క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుందని, ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి అన్నారు. క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొన్నేందు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి అన్నారు.గోపిక, సంగీత ఐదో తరగతిలోనే బీసీ గురుకుల పాఠశాలలో చేరారని, వారిలో లాక్రోస్ క్రీడపై ఉన్న ఆసక్తి, ప్రతిభను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించామని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరూ బీసీ గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నారని, గతంలో కర్నూలు, చెన్నై లో జరిగిన సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వీరిద్దరూ బంగారు పతకాలు సాధించారని, ఆగ్రా, జమ్మూకశ్మీర్‌లో జరిగిన పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. తాజాగా మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించడం వారి క్రీడా ప్రతిభకు నిదర్శనమన్నారు.విద్యార్థినులకు క్రీడా శిక్షణ అందించిన లాక్రోస్ కోచ్‌లు పరమేశ్, ఆకాష్, ప్రిన్సిపాల్ శ్రీలతలను మంత్రి గారు అభినందించారు.

### తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపడుతున్న

# కార్యక్రమాలపై దీపేంద్ర హుడాతో ప్రసన్నకుమార్ శర్మ విస్తృత చర్చ

## పార్టీ కార్యకలాపాలపై నెలవారీ సమగ్ర నివేదికలు అభినందనీయం: దీపేంద్ర సింగ్ హుడా

వెలుతురు హైదరాబాద్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4, 2026:
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాల నిర్వహణ, ఎన్నికల సన్నద్ధత, SIR ప్రక్రియ, BLA-1, BLA-2ల పనితీరు తదితర అంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్నకుమార్ శర్మ గారు గౌరవ CWC సభ్యులు శ్రీ దీపేంద్ర సింగ్ హుడా గారితో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణలో పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థా యిలో పార్టీని బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న చర్యలను ప్రసన్న కుమార్ శర్మ వివరించారు.ప్రత్యేకంగా SIR (Special Intensive Revision) ప్రక్రియ, BLA-1, BLA-2ల బాధ్యతలు, ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాలను పరిశీలించడం, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడం, పార్టీ శ్రేణులను ఎన్నికల ప్రక్రియలో చురుకుగా భాగస్వాములను చేయడం వంటి అంశాలపై చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించారు.అదేవిధంగా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతి ముఖ్యమైన పార్టీ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సేకరించి, ప్రతి నెలా పూర్తి సమగ్ర యాక్టివిటీ రిపోర్టును రూపొందించి సంబంధిత పార్టీ పెద్దలకు అందజేస్తున్నట్లు ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు.పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు, ఏఐసీసీ ఇచ్చే పిలుపు మేరకు చేపడుతున్న కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పార్టీ సన్నద్ధత, మున్సిపల్ ఎన్నికలు, మేయర్ ఎన్నికలు, బూత్ స్థాయి పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు తదితర అంశాలను ఈ నెలవారీ నివేదికల్లో సమగ్రంగా పొందుపరుస్తున్నట్లు ఆయన వివరించారు.

**14–15 లోక్‌సభ స్థానాల లక్ష్యం**

భవిష్యత్తులో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు.రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి కనీసం 14 నుంచి 15 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా ఇప్పటి నుంచే పటిష్టమైన సంస్థాగత ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 100కు పైగా స్థానాలను గెలుచుకునే లక్ష్యంతో ప్రతి నియోజక వర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, బూత్ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేరవేయడం వంటి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

**నెలవారీ యాక్టివిటీ రిపోర్టులపై దీపేంద్ర హుడా అభినందన**

తెలంగాణలో పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో జరుగుతున్న కార్యక్రమాలను క్రమబద్ధంగా నమోదు చేసి, వాటిపై పూర్తి స్థాయి నెలవారీ నివేదికలను రూపొందించి అందించడం అభినందనీయమని గౌరవ CWC సభ్యులు శ్రీ దీపేంద్ర సింగ్ హుడా ప్రశంసించారు.దాదాపు అరగంటకు పైగా జరిగిన విస్తృత చర్చలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు, సంస్థాగత బలోపేతం, SIR ప్రక్రియ, BLA-1, BLA-2ల పనితీరు, పార్టీ కార్యక్రమాల అమలు, భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు తదితర అంశాలపై దీపేంద్ర హుడాకు ప్రసన్నకుమార్ శర్మ సమగ్రంగా వివరించారు.తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను ఇంత క్రమబద్ధంగా పర్యవేక్షిస్తూ, వాటికి సంబంధించిన సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేసి, నెలవారీ యాక్టివిటీ రిపోర్టుల రూపంలో అందించడం మంచి విధానమని దీపేంద్ర హుడా పేర్కొన్నారు.పార్టీ కార్యక్రమాలు కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా బూత్ స్థాయి వరకు నిరంతరం కొనసాగుతూ ఉండాలని, ప్రతి కార్యకర్తను పార్టీ కార్యక్రమాలతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు.

**రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం**

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు విజయాల కోసం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని దీపేంద్ర సింగ్ హుడా పిలుపునిచ్చారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సంస్థాగత బలం పెంచే దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారిని భారత ప్రధాన మంత్రిగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పూర్తి నిబద్ధతతో పనిచేయాలని దీపేంద్ర హుడా పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమైన భవిష్యత్తు ఉందని, పార్టీ నాయకత్వం రూపొందించే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకం కావాలని ఆయన అన్నారు.

**మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం**

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతోందని ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు.ఏఐసీసీ , టీపీసీసీ పిలుపుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను క్రమబద్ధంగా అమలు చేయడంతో పాటు, వాటి ఫలితాలను సమీక్షిస్తూ, భవిష్యత్తు కార్యక్రమాలకు అవసరమైన కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన వివరించారు.స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు, మేయర్ ఎన్నికలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయడం, ప్రతి బూత్‌లో పార్టీకి బలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం, ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని శర్మ పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని



మరింత బలోపేతం చేసి, రాబోయే ప్రతి ఎన్నికలో ఘన విజయం సాధించేలా పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో సమిష్టి కృషిని మరింత వేగవంతం చేస్తామని ప్రసన్న కుమార్ శర్మ స్పష్టం చేశారు.దీపేంద్ర సింగ్ హుడా గారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారిని, నెలవారీ సమగ్ర యాక్టివిటీ రిపోర్టులను రూపొందిస్తూ పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తున్న పి. ప్రసన్నకుమార్ శర్మను అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పూర్తి స్థాయిలో ప్రజల మధ్య పనిచేయాలని దీపేంద్ర హుడా సూచించారు.కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా, తెలంగాణలో బలమైన సంస్థాగత నిర్మాణంతో ముందుకు సాగుతూ, రాబోయే ఎన్నికల్లో ఘన విజ యాలు సాధించి, శ్రీ రాహుల్ గాంధీ గారిని భారత ప్రధాన మంత్రిగా చేయాలనే లక్ష్యం తో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పి. ప్రసన్నకుమార్ శర్మ పిలుపునిచ్చారు.

# మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. యూనియన్ ప్రతినిధి షేక్ సలావుద్దీన్‌తో పాటు పలువురు ప్రతినిధులు మంత్రిని కలిసి ఆటో, క్యాబ్, యాప్ ఆధారిత రవాణా రంగానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం, 2012 తర్వాత ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం చర్యలు చేపట్టడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు యూనియన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను త్వరితగతిన అమలు చేయాలని వారు మంత్రిని కోరారు. యాప్ ఆధారిత రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో, క్యాబ్, సరుకుల రవాణా వాహనాల డ్రైవర్లకు న్యాయం జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఓలా, ఉబెర్, రాపిడో, పోర్టర్ వంటి యాప్ ఆధారిత రవాణా అగ్రిగేటర్లపై నియంత్రణకు సంబంధించి మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలు–2025 ప్రకారం ప్రభుత్వం నిర్దేశించే కనీస బేస్ ఛార్జీ, కిలోమీటర్ ఛార్జీ, నిమిషం ఛార్జీలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యాప్ ఆధారిత ప్రయాణీకుల, సరుకుల రవాణాకు ఉపయోగించే ప్రైవేట్ వాహనాల విషయంలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అవసరమైన చోట మోటార్ వెహికల్స్ చట్టం–1988 ప్రకారం వాణిజ్య రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయా లని యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. హైర్ వెహికల్ ఛార్జీలను కూడా పెంచాలని వారు మంత్రిని కోరారు. పెరుగుతున్న ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, డ్రైవర్ల జీవన



వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఛార్జీలను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ ప్రతినిధులు సమర్పించిన అంశాలను మంత్రి పొన్నం ప్రభా కర్ సానుకూలంగా విన్నారు. ఆటో, క్యాబ్, గిగ్ , ప్లాట్‌ఫామ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిశీలిస్తుందని, వారు ప్రస్తావించిన అంశాలను సంబంధిత అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేందుకు చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.డ్రైవర్లు, గిగ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందేలా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

# ఇస్కాన్ టెంపుల్ లో శ్రీ కృష్ణ దర్శనం చేసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**


మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..తెలంగాణ ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు.శ్రీకృష్ణ భగవానుడు లోక కళ్యాణం కోసం అవతరించి, ధర్మాన్ని స్థాపించి, సత్యం, న్యాయం, ధర్మం వైపు ప్రజలను నడిపించారు. "హరే రామ హరే రామ, రామ రామ హరే హరే.. హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే" అంటూ భగవంతుడిని స్మరించడం ద్వారా సర్వజన సుఖశాంతులు కలగాలని కోరుకుందాం.శ్రీకృష్ణుని జన్మదినమైన ఈ పవిత్రమైన జన్మాష్టమి సందర్భంగా భగవంతుని ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రజా సేవలో వివిధ సంస్థలు, సంఘాలు చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావడం అభినం



దనీయం ప్రజా సేవను లక్ష్యంగా చేసుకుని చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని, శ్రీకృష్ణ భగవానుని కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను.

# ఖమ్మంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందడి

## ఓ వివాహ కార్యక్రమంలో కలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి







**ఖమ్మం/ చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 04:**
ఖమ్మం నగరంలో మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు సందడి చేశారు.. ఖమ్మం పట్టణ శివారులోని ముదిగొండ మండలం వెంకటాపురం క్రాస్ రోడ్ లో శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్లో జరిగిన నకిరేకల్ నియోజకవర్గం శాలిగౌరారం మండలం ఊట్కూరు కి చెందిన తన వ్యక్తిగత సెక్యూరిటీ ఆఫీసర్ (గన్మెన్)శీలం కనకయ్య సోదరుడు ఆ గ్రామ సర్పంచ్ శీలం అనిత శంకరయ్యల కుమారుడి వివాహ కార్యక్రమానికి నియోజకవర్గానికి చెందిన తన అనుచరులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు ఇదే వివాహానికి హాజరైన రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేకంగా కలుసుకున్నారు.. అనంతరం కలిసి బోంచేసారు.మునుగోడు నుండి వచ్చిన ముఖ్యనేతలను మంత్రి పొంగులేటి కి పరిచయం చేశారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.

# జీవితాలకు దారి చూపే గురువు!

సెప్టెంబర్ 5: ఉపాధ్యాయ దినోత్సవం ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు అక్షరం నేర్పిన చేతి నుంచి.. ఆలోచించడం నేర్పిన మనసు వరకు..విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్రను మాటల్లో చెప్పడం అంత సులభం కాదు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువు ఆ జీవితానికి దిశానిర్దేశం చేస్తాడు. పుస్తకంలోని పాఠాలను బోధించడమే కాదు.. జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పుతాడు. అందుకే గురువును సమాజం ఎప్పుడూ అత్యున్నత స్థానంలో నిలబెట్టింది.ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. విద్యకు, గురువుకు సమాజంలో ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తుచేసే రోజుగా ఇది నిలిచింది ఒకప్పుడు గురువు అంటే బ్లాక్‌బోర్డు ముందు నిలబడి పాఠాలు చెప్పే వ్యక్తి. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సాంకేతికత తరగతి గదిలోకి వచ్చింది. స్మార్ట్ బోర్డులు, డిజిటల్ పాఠాలు, ఆన్‌లైన్ వనరులు విద్యలో భాగమయ్యాయి. అయినప్పటికీ ఉపాధ్యాయుడి స్థానం మాత్రం ఏ సాంకేతికతా భర్తీ చేయలేకపోతోంది.ఎందుకంటే విద్యార్థి ప్రతిభను గుర్తించడం, అతని బలహీనతలను అర్థం చేసుకోవడం, తప్పు చేసినప్పుడు సరిదిద్దడం, విజయం సాధించినప్పుడు ప్రోత్సహించడం.. ఇవన్నీ మానవీయమైన గురువు మాత్రమే చేయగలడు.నేటి ఉపాధ్యాయుడి బాధ్యతలు మరింత పెరిగాయి. విద్యార్థులకు మార్కులు, ర్యాంకులు సాధించేలా చేయడంతో పాటు విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, మానవత్వం వంటి అంశాలను కూడా బోధించాల్సి వస్తోంది. ఒక విద్యార్థి భవిష్యత్తు ఎలా ఉండాలన్న దానిపై ఉపాధ్యాయుడి మాట ప్రభావం చూపుతుంది. నువ్వు చేయగలవు అనే ఒక్క మాట.. ఓ విద్యార్థి జీవితాన్ని మార్చగలదు. నిరాశలో ఉన్న విద్యార్థికి ధైర్యం చెప్పే గురువు.. ఓటమిని విజయానికి తొలి మెట్టుగా చూపించే



గురువు.. నిజమైన మార్గదర్శి.ప్రస్తుతం ఉపాధ్యాయుల ముందున్న సవాళ్లు కూడా ఎక్కువే. విద్యార్థుల్లో పెరుగుతున్న పోటీ, డిజిటల్ దృష్టి మరల్చింపులు, సామాజిక మాధ్యమాల ప్రభావం, తల్లిదండ్రుల అంచనాలు.. వీటన్నింటినీ సమన్వయం చేస్తూ విద్యార్థులను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత గురువులపై ఉంది. అదే సమయంలో ఉపాధ్యాయులు కూడా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కాలం మారినా.. నేర్చుకోవడం ఆగని వ్యక్తే నిజమైన గురువు.ఉపాధ్యాయుడికి అత్యంత విలువైన బహుమతి ఏదైనా ఉందంటే అది విద్యార్థి విజయం. ఏళ్ల తర్వాత తన శిష్యుడు ఉన్నత స్థానంలో ఉన్నాడని తెలిసినప్పుడు గురువు పొందే ఆనందం మాటల్లో చెప్పలేనిది.తాను బోధించిన విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదగడం.. తన బోధనకు దక్కే అసలైన గౌరవం.ఉపాధ్యాయ దినోత్సవం ఒక్కరోజు గురువులను సన్మానించి, శుభాకాంక్షలు చెప్పే కార్యక్రమంగా మిగల కూడదు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, ఉపాధ్యాయులకు గౌరవం కల్పించడం, పాఠశాలలకు అవసరమైన వసతులు అందించడం, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే వాతావరణం కల్పించడం సమాజం మొత్తానికి బాధ్యత.గురువు వెలిగించే దీపం.. ఒక్క విద్యార్థి జీవితాన్నే కాదు.. తరతరాల భవిష్యత్తును వెలిగిస్తుంది.అందుకే సెప్టెంబర్ 5న గురువుకు చెప్పే ధన్యవాదాలు కేవలం ఒక మాట కాకూడదు.మన జీవితంలో మనకు దారి చూపిన ప్రతి గురువును గుర్తుచేసుకునే



ఎస్, మనోజ్ సచిన్ తేజ

## శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వారసుడు.

**గండి మల్లికార్జునరావు గౌడ్, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎంపీ, మాజీ ఏమ్మెల్యే**

**వ్యక్తిగత వివరాలు:-**

**కౌండిన్య శ్రీ గండి మల్లికార్జున రావు గౌడ్ గారు 1920లో వరంగల్ జిల్లాలోని డోర్నకల్ గ్రామంలో జన్మించారు.**

**ఆయన పాఠశాల విద్యను మధ్యలోనే నిలిపివేసి,**

స్వాతంత్ర్య ఉద్యమం మరియు రజాకార్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమాల్లో పాల్గొన్నందుకు ఆయన అనేకసార్లు నెలల తరబడి, సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్యేగా మరియు ఎంపీగా ప్రజలకు సేవలందించారు. వరంగల్ జిల్లాలోని చిల్లంచెర్ల నియోజకవర్గం నుంచి 1965–1970 మధ్యకాలంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం బ్రహ్మానందరెడ్డి గారి కాలంలో 1977–1979 మధ్యకాలంలో ఎంపీగా పనిచేశారు. ఆయన 1994లో తుది శ్వాస విడిచారు. శ్రీ గండి మల్లికార్జున రావు గౌడ్ గారికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారందరును హైదరాబాదులో అనే సెటిల్ అయ్యారు చిన్న కూతురు భర్త మన పల్లె ఉపేందర్ గౌడ్ గారు. ఆయన తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి రావాలని ఎప్పుడూ ప్రోత్సహించలేదు. అందువల్ల ఆయన పిల్లలు మరియు వారి నలుగురు అల్లుండ్లు ఎవరూ రాజకీయాల్లోకి రాలేదు. ఆయన ఎంతో నిజాయితీపరుడు, అవినీతికి దూరంగా ఉండే వ్యక్తి. ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసినప్పటికీ, తన జీవితాంతం వరకు ఒక గజం స్థలం లేదా ఒక భవనం కూడా కొనుగోలు చేయలేకపోయారు. అయితే ఆయనకు పూర్వీకుల నుంచి వచ్చిన 10 ఎకరాల వ్యవసాయ భూమి డోర్నకల్ లో ఉండేది. అందులో 5 ఎకరాల భూమిని విక్రయించి, ఆ డబ్బును రాజకీయ కార్యకలాపాలకు, రజాకార్ల వ్యతిరేక ఉద్యమానికి మరియు అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీల ప్రయోజనాల కోసం వినియోగించారు. గౌడ సమాజానికి చెందిన ప్రముఖ నాయకుల చరిత్రను బయటకు తీసుకొద్దాం...!!

**ప్రపంచానికి_చాటిచెప్పుదాం...!!**

ఇంకా మన గౌడ సమాజ నాయకులు, మేధావులు, పారిశ్రామికవేత్తలు, వృత్తి నిపుణులు, ఉద్యోగులు మరియు విద్యార్థుల దృష్టికి ఒక ముఖ్యమైన విషయాన్ని తీసుకురావాలనుకుంటున్నాను. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 1970వ

**దశకంలో మన గౌడ సమాజం నుంచి పార్లమెంట్‌లో కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారు.**

**వారు:**

**( శ్రీ జి. మల్లికార్జున్ గౌడ్ – మహబూబ్‌నగర్ )**

**( శ్రీ గండి మల్లికార్జున రావు గౌడ్ – వరంగల్ )**

**మన నాయకులను గౌరవిద్దాం**




మన సమాజ అభివృద్ధి కోసం, సమాజ గౌరవం కోసం గతంలో సేవలందించిన పాత తరం నాయకులను మనం గౌరవించి, స్మరించుకోవాలి. ప్రస్తుతం సమాజ అభివృద్ధికి సేవ చేస్తున్న నాయకులను కూడా తగిన విధంగా గౌరవించాలి.భవిష్యత్తులో మన సమాజంలో గుర్తింపు పొందని విశిష్ట వ్యక్తులు (VIPలు), నాయకులు మరియు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వ్యక్తులను కూడా గౌడ సమాజ సమావేశాలు, కార్యక్రమాల్లో తగిన గౌరవం, ప్రాధాన్యత మరియు గుర్తింపు ఇవ్వాలని కోరుకుంటున్నాను. ( రెండు తెలుగు రాష్ట్రాలల మన గౌడ మహనీయుల చరిత్రను బయటకు తీసుకురావాలి, మీకు తెలిసిన నాయకుల వివరాలను సేకరించండి. త్వరలో అందరి మహనీయుల చరిత్రను పుస్తక రూపంలో బయటకు తీసుకువద్దాం )

## హైదరాబాద్ నగర తొలి మేయర్, విద్యావేత్త, జర్నలిస్ట్, రచయిత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి



- **కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలు**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ...హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్న.. కృష్ణస్వామి ముదిరాజ్ గారు సామాజిక ఐక్యత, సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సామాజిక వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంది.. కృష్ణస్వామి ముదిరాజ్ గారి వంటి మహనీయుల ఆశయాలను రాజకీయ, సామాజిక జీవితంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనం దరిపై ఉంది..దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలిరాష్ట్రం బడుగుల్లో ఐక్యత వస్తుంది. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి పోరాడాలి..

**రాజకీయ,విద్యా,ఆర్థిక, సామాజిక అంశాల్లో ఉన్నత శిఖరాల్లో ఉండాలి**

ముదిరాజ్ బిడ్డ మంత్రి వాకిటి శ్రీహరి గారు కింది స్థాయి నుండి ఎంతో కష్టపడి ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చారు..ఆయన మంత్రి కాక ముందు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు మంత్రి కావాలా అని ఓ ఛానెల్ ఇంటర్వ్యూ లో ముదిరాజ్ లకు రిజర్వేషన్లు కావాలా అంటే మా ముదిరాజ్ బిడ్డలకు రిజర్వేషన్ల కావాలన్న మహా గొప్ప వ్యక్తి..సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ..బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయి..ఎలాంటి రాజకీయ చైతన్యం లేనప్పుడే కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్ మేయర్ అయ్యారు.. దళితులు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి ఆయా వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాల్లో సముచిత ప్రాధాన్యత, సమాన అవకాశాలు కల్పించాలి.విద్య ద్వారా వెనుకబడిన వర్గాల యువతకు ఉన్నత అవకాశాలు కల్పిస్తే, వారు భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతారు..సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా అభివృద్ధి ద్వారా మాత్రమే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది..కృష్ణస్వామి ముదిరాజ్ గారి ఆశయాలను కొనసాగిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి .



## మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

ఇటీవల ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా గద్వాల విజయలక్ష్మి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ



శుభాకాంక్షలు తెలిపారు.ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన పురోగతికి గద్వాల విజయలక్ష్మి తన అనుభవాన్ని వినియోగించాలని మంత్రి ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అనుగుణంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# 22-ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి..

- **ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో జనసేన భారీ నిరసన దీక్ష..**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**

22–ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన దీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షకు జనసేన రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ నిరసన దీక్షలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. 22–ఏ భూముల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 22–ఏ జాబితాలో భూములు చేరడం వల్ల ఏళ్ల తరబడి భూములు కలిగి ఉన్న యజమానులు తమ ఆస్తులను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేయించు కోలేక, బ్యాంకు రుణాలు పొందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనసేన నాయకులు పేర్కొన్నారు. చట్టబద్ధమైన హక్కులతో భూములు కలిగి ఉన్న సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సమగ్ర పరిశీలన చేపట్టాలని కోరారు. అర్హత ఉన్న భూములను 22–ఏ జాబితా నుంచి తొలగించి, ఆస్తిహక్కులకు భంగం కలగకుండా సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తిహక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ అంశంపై ఇకపై జాప్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



**కూకట్‌పల్లి నుంచి భారీ బైక్ ర్యాలీ**

ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన దీక్షకు సంఘీభావంగా కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, జనసైనికులు భారీ బైక్ ర్యాలీగా తరలివచ్చారు. 22–ఏ భూముల సమస్య పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

# గురువుల సేవలకు గౌరవం..

- **శంకర్‌పల్లి నుంచి ముగ్గురికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం**

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 4 :**

విద్యార్థుల విద్యాభివృద్ధికి, భావితరాల నిర్మాణానికి విశేష సేవలందిస్తున్న శంకర్‌పల్లి మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'గురు వందనం' కార్యక్రమంలో భాగంగా వీరిని ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్వేద పాఠశాల సహాయకులు (గణితం) నందు, ఎంపీపీఎస్ పొద్దటూరు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్‌మాస్టర్ సుధాకర్ రెడ్డి, ఎంపీపీ ఎస్ మోకిల ఎస్ జిటి లక్ష్మీకాంత్ రెడ్డి ఉన్నారు. వీరికి టిపియుఎస్ రాష్ట్ర బాధ్యులు టి. పెంటయ్య, హనుమంతు రావు చేతుల మీదుగా సన్మానం అందజేశారు. ఈ సందర్భంగా టిపియు ఎస్ శంకర్‌పల్లి మండల శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా భావితరాల నిర్మాణానికి బాధ్యతగా స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.'నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులు' అనే లక్ష్యంతో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందిస్తూ, నవ సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీ నందు, సుధాకర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డిలకు టిపియుఎస్ శంకర్‌పల్లి మండల శాఖ తరపున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బసవరాజు, జిల్లా సాంస్కృతిక బాధ్యులు జంగయ్య, కవ్వగూడెం శ్రీను, రాజేందర్, హరిశంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతల పరుగులు..!

- **పోలీసుల ఛేజింగ్‌తో బాలానగర్‌లో హైడ్రామా**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్‌కు వస్తున్నారన్న సమాచారంతో కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు నిలువరించడంతో బాలానగర్‌లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు ఎమ్మెల్యేను అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. బీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర టిఫిన్ సెంటర్‌లో కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో గుమిగూడారన్న సమాచారంతో బాలానగర్ సీఐ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం రాజుకాలనీలోని పీజేఆర్ విగ్రహం వద్దకు ఎమ్మెల్యే వస్తున్నారన్న సమాచారం అందడంతో కాంగ్రెస్ నేతలు ఒక్కసారిగా బయటకు వచ్చి అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కొందరు కాంగ్రెస్ నేతలు రోడ్డుపైకి పరుగులు తీశారు. దీంతో సీఐ ప్రశాంత్ సైతం సిబ్బందితో కలిసి వారిని వెంబడించారు. పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య జరిగిన ఈ పరుగుల ఘటన స్థానికంగా ఆసక్తికరంగా మారింది. చివరకు పీజేఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అయితే తాము వెనక్కి తగ్గేది లేదంటూ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సుమారు 15 నిమిషాల పాటు ఇరువర్గాల మధ్య వాగ్వాదం కొనసాగింది. అనంతరం పోలీసులు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే పర్యటన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



# కొండ సురేఖను మంత్రి పదవి నుండి తొలగించడం బాధాకరం అన్యాయం

- **కొండా దంపతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలి**
- **మీవెంట మేము నడవడానికి సిద్ధం**
- **వైయస్సార్ వీరాభిమాని జగనన్న సైనికుడు బచ్చగళ్ళ శ్రీరాములు**

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 04:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తొర్రూర్ గ్రామంలో వైయస్సార్ వీరాభిమాని జగనన్న సైనికుడు బచ్చగళ్ళ శ్రీరాములు మాట్లాడుతూ కొండాసురేఖను మంత్రివర్గం నుండి తొలగించడం చాలా బాధాకరం అన్యాయం అని అన్నారు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వైఎస్సార్ గారి వెన్నంటే ఉంటూ వైఎస్సార్ గారు మరణించిన తర్వాత తన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి గారి వెంట నడిచి ఓదార్పుయాత్రలో పాల్గొన్నారు అనంతరం వైయస్ జగన్ మో హన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ను వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి అనుచరులుగా వైయస్సార్ ఆశయ సాధనపనిచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొండా దంపతులు మంచి పేరు తెచ్చుకున్నారు తెలంగాణ రాష్ట్రం ఉద్యమం సమయంలో జరిగిన పరిణామాలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ రా ష్ట్రంపై దృష్టి పెట్టకపోవడంతో ఎటు తోచలేక ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండాదంపతుల మధ్య జరిగిన చిన్న పాటి మాటల యుద్ధంలో పార్టీ క్రమశిక్షణలో భాగంగా కొండా సురేఖను మంత్రి పదవి నుండి తొ లగించారు మొదటి నుండి కొండ సురేఖ పలు మీడియాలలో కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పనిచేసిన వాళ్లకు సరైన గౌరవం లేదు వైయస్సార్ గారి అనుచరులకు అండలేదు అని చెప్పు తూనే అప్పుడప్పుడు మీడియాలో పలుమార్లు తనఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీలోము క్కుసూటిగా మాట్లాడిన నాయకులకు ఎమ్మెల్యేలకు సరైన స్థానం ఉండదు అని తన కూతురు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కొండా సురేఖ దంపతులు సరైన నిర్ణయం తీసుకొని రాజకీయంగా మీకు తగిన గుర్తింపు తెచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిని దృష్టిలో పెట్టుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్ కాంగ్రెస్ పార్టీలో చేరాలి తెలంగాణ రాష్ట్రంలో వైయస్సార్ అభిమానులకు అండగా ఉండాలి మీవెంట వైయస్సార్ అభిమానులు జగనన్న సైనికులు మీ వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.



# వంట–వార్పుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 04:**

శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126వ డివిజన్ బస్టాండ్ వద్ద, డివిజన్ కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో వంట–వార్పు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ యువజన అధ్యక్షులు శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, దుండిగల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ,నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు,బాలాజీ నాయక్, అభిషేక్ రెడ్డి, సుజాత, సతీష్, సాంబశివ రెడ్డి, జలగం చంద్రయ్య , ఆనంద్ రెడ్డి,మహిళా నాయకులు సంధ్యారాణి, ఆర్పిత, లలిత రెడ్డి, సలీం, కదిరేయ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ, పెండింగ్‌లో ఉన్న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నాయకులు ప్రస్తావించిన ప్రధాన హామీలు: మహిళలకు నెలకు రూ.2,500; వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ.4,000 పెన్షన్; దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్; కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం; విద్యార్థులకు స్కూటీలు, విద్యా భరోసా కార్డు; ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు; రైతు భరోసా, రైతు రుణమాఫీ; వరి పంటకు బోనస్; రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12,000; నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన; ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12,000."100 రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఇది ప్రజాపాలనా? హామీలను పెం డింగ్‌లో పెట్టే పాలనా?,ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుంది.



# ఎలిమినేడు గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 04:**

**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వి ద్యార్థులు వెధ్నాధన్ ఋుగ్వేద ఆనందం కృష్ణుడు గోపికలుగా షైనీ ఆదిత్రీ వేషధారణలతో అ లరించారు గోపికల వేష ధారణలతో విద్యార్థులు ఉట్టిలాగుతూ చిన్నికృష్ణులు ఉట్టికొట్టి అల రింపజేశారు భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారుఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.**



# ఆరుట్ల గ్రామంలో మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పరిపాలనపై బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా మహిళా సదస్సు

- **మోసగారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**
- **రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 04:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బిఅర్ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ ఆధ్వర్యంలో బిఅర్ఎస్ పార్టీ పోరుబాటలో భాగంగా ముందుగా ఆరుట్ల చెరువు కట్ట ద గ్గర బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ప్రశాంత్ కుమార్ రెడ్డికి బి అర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికి పెద్దఎత్తున ర్యాలీతో అంబేద్కర్ చౌరస్తా వద్దకుచేరు కున్నారు అనంతరం మహిళా సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగాహాజ రైన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి రాష్ట్రనాయకులు మంచిరె డ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు ఎన్నికల సమయంలోఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను వంచించడమే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్ వంటి పథకాలను సైతం నిలిపివేసి మహిళలకు అన్యాయం చేసిందని మం డిపడ్డారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కండ్లు తెరిచి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇ చ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథా లయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ఏర్పు ల చంద్రయ్య ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి.మంచాల మండలం మాజీ ఎంపీపీలు జాటోత్ నర్మదా లచ్చిరాం నాయక్ మంకు ఇందిరా.ఇబ్రహీంపట్నం మాజీ ఎం పీపీ కృపేష్ బిఅర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మరెడ్డి దండెం రాంరెడ్డి బూడిద రాంరెడ్డి మొద్దు సి కిందర్ రెడ్డి బుస్సు పుల్లారెడ్డి జ్ఞానేశ్వర్ కర్నాటి రమేష్ గౌడ్ కిషన్ బద్రీనాథ్ రాజునాయక్ సుక న్యశేఖర్ రెడ్డి నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్.ఆరుట్ల గ్రామ సర్పంచ్ మాలిపాటి శోభా కుమార్ చిందం రఘుపతి నూతనగంటి శేఖర్ బిఅర్ఎస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం రాము బైకని మహేందర్ యాదవ్ చిందం జంగయ్య సతీష్ నారి యాదయ్య వెంకటరెడ్డి కిషన్ రె డ్డి శంకర్ నవాష్ రాజు జగదీశ్ మహేందర్ అమరేందర్ జంగారెడ్డి ప్రకాష్ అనసూయ మం చాల మండలం సర్పంచ్ లు రవి శృతి రాణి శాంత చందర్ మమత రాము పద్మ, జంగయ్య మనిమ్మ బాలమణి మున్సిపాలిటి కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌లో ఘనంగా ప్రారంభమైన 11వ 'శ్రీ ఎన్.జె. యసస్వీ స్మారక మూట్ కోర్ట్' పోటీలు

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 4 :**

మండల పరిధిలోని దంతనపల్లి గ్రామంలో గల ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ (ఐఎఫ్‌హెచ్ఈ) ఆడిటోరియంలో శ్రీ ఎన్.జె. యసస్వీ స్మారక 11వ జాతీయ మూట్ కోర్ట్ పోటీ–2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సెప్టెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు కొనసాగనున్నాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రదీప్ రాయ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.

**భావి న్యాయవాదులకు ఇదొక గొప్ప వేదిక:**

కార్యక్రమంలో ఐఎఫ్‌హెచ్ఈ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) ఎ. వినయ్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ (డాక్టర్) ఎస్. విజయలక్ష్మి ప్రసంగిస్తూ.. విద్యార్థుల్లోని న్యాయ నైపుణ్యాలను వెలికితీయడానికి మూట్ కోర్ట్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. లా స్కూల్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ (డాక్టర్) విజేందర్ కుమార్ ప్రత్యేక ప్రసంగం చేస్తూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సదస్సుకు ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) పూజారి రవిశేఖరరాజు అధ్యక్షత వహించగా, డీన్ ప్రొఫెసర్ (డాక్టర్) వై. ప్రతాప్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. అంతకుముందు ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ అసిస్టెంట్ డీన్ (విద్యార్థి కార్యకలాపాలు) డాక్టర్ ఎ. అరుణ్ కుమార్ అతిథులకు స్వాగతం పలికారు. మూట్ కోర్ట్ సొసైటీ కోఆర్డినేటర్ డాక్టర్ సయన్ దాస్ సమన్వయకర్త ప్రసంగం చేయగా, సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి చిందం లిఖిత, కో–కోఆర్డినేటర్ డాక్టర్ కర్వాలే సదానంద్ అనంతరావుతో పాటు పలువురు అధ్యాపకులు, దేశవ్యాప్తంగాలా కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డి నకిరేకల్ సభలో స్పష్టమైన ప్రకటన చేయాలి.
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 04:** ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రికి నూతన భవనం మంజూరి చేస్తున్నట్లు నకిరేకల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి అసెంబ్లీ సమావేశల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వాసుపత్రి ఎదుట కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ రామన్నపేట మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో సరిపడా పడకలు, వైద్య సిబ్బంది, అవసరమైన మౌలిక వసతులు లేక, పోవడంతో, శిదిలావస్థకు చేరిన భవనంతో పేద ప్రజలు దూర ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నకిరేకల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడం



ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించవచ్చని అన్నారు. ఇటీవల జిల్లా మంత్రి కోమటిరెడ్డి 6నెలల్లో ఆసుపత్రి పూర్తి చేస్తామని ప్రకటించి రెండు నెలలు కావస్తుందని ఇప్పటికి ఎలాంటి చలనం లేదని అన్నారు. రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎం.డి. జహంగీర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్ మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ మండల నాయకులు గొరిగే సోములు, గాదె నరేందర్, నీల అయిలయ్య, తోలుపునూరి శ్రీనివాస్ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, పల్లె సత్యం, బావండ్లపల్లి సత్యం, ఎండీ లతీఫ్, ఆముద ఆంజనేయులు, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ సీటును వదులుకుని.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు

- నీట్ రీ-ఎగ్జామ్‌లో సత్తా చాటిన గుంటుక మహాలక్ష్మి

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 04:** మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన గుంటుక మహాలక్ష్మి తన పట్టుదలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. 2025లో నీట్‌లో 352 మార్కులు సాధించి కామినేని మెడికల్ కాలేజీలో డెంటల్ సీటు పొందినప్పటికీ, ఎంబీబీఎస్ చదవాలనే లక్ష్యంతో ఆ సీటును వదులుకున్నారు. లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని మరో ఏడాది కష్టపడి 2026 జూన్ 23న నిర్వహించిన నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యారు.జూలై 16న విడుదలైన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 1,04,912, తెలంగాణ రాష్ట్ర మెరిట్‌లో 1,444వ ర్యాంక్, SC-3 కేటగిరీలో 46వ ర్యాంక్ సాధించి నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందారు.చిన్నప్పటినుంచే విద్యలో చక్కటి ప్రతిభ కనబరిచిన మహాలక్ష్మి 10వ తరగతిలో 92.20 శాతం, ఇంటర్‌లో 97.30 శాతం మార్కులు సాధించారు.మహాలక్ష్మి తండ్రి గుంటుక వెంకటేశం నాంపల్లి మండలంలో ఏపీఓగా, తల్లి అలివేలు నల్గొండ డీఆర్‌డీఏలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లక్ష్యాన్ని సాధించిన మహాలక్ష్మిని నానమ్మ గుంటుక సత్తమ్మ, గ్రామ సర్పంచ్ కుంభం అండాలు, ఉప సర్పంచ్ ఉప్పునూతల వెంకటేశ్వర్లు, చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, అదేవిదంగా గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇండ్ల నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ పోగుల



ప్రకాష్, యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు మహాలక్ష్మిని అభినందించారు. డెంటల్ సీటును వదులుకుని.. ఎంబీబీఎస్ కోసం మరో ఏడాది శ్రమించి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం మహాలక్ష్మి పట్టుదలకు నిదర్శనమని గ్రామస్తులు కొనియాడారు.

## నాగు కిష్ణ మృతి నివాళులర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 04:** ఇంద్రపాలనగరం అకాల మరణం చెందిన నాగు క్రిష్ణ మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ లు సింగణబోయిన జంగయ్య, గర్దాస్ వెంకటేష్, చిన్నపాక శ్రీనివాస్, పాలసంఘము డైరెక్టర్ గర్దాస్ వెంకటేష్, నక్క వెంకటేష్, చిన్నపాక



సురేష్ , బోనగిరి మధు, గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి, రూపని బాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 04:** ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జిట్టబోయిన పద్మ -మల్లేశం కుమారుడు నరేందర్ -సంధ్య ల వివాహం రామన్నపేట జెపి ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాజీ ఏఎంసి డైరెక్టర్ మందడి విద్యాసాగర్ రెడ్డి, సింగణబోయిన గణేష్, జిట్టబోయిన వెంకటేష్,మాజీ ఉపసర్పంచ్ లు సింగణబోయిన జంగయ్య, గర్దాస్ వెంకటేష్, చేనేత సహకార సంఘము చైర్మన్ రవ్వ నర్సింహా,



చిన్నపాక శ్రీనివాస్, నక్క వెంకటేష్, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం, డైరెక్టర్ గర్దాస్ వెంకటేష్, రాదారపు మల్లేశం, చిన్నపాక సురేష్, మాధం నాగేష్, బోనగిరి మధు, శేఖర్, దినేష్, చెవ్వ యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 04:** బోగారం గ్రామానికి చెందిన గుంతకండ్ల గోవర్ధన్ రెడ్డి – భవాని దంపతుల ముద్దుల కుమారుడు జస్విక్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలకు బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ హాజరై చిన్నారి జస్విక్ రెడ్డిని ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, బోగారం 5వ వార్డు మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్, గోగు సత్యనారాయణ యాదవ్, కూనూరు రాజు గౌడ్, కూనూరు మహేష్ గౌడ్, పంజాల నరేష్ గౌడ్, బద్దుల



మహేష్ యాదవ్, కూనూరు వెంకటేష్ గౌడ్, గుంతకండ్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చండూరు మండల గోపా సర్వసభ్య సమావేశం: నూతన కమిటీ ఎన్నిక, కీలక తీర్మానాలు

**చండూరు వెలుతురు సెప్టెంబర్ 04:** చండూరు మండల కేంద్రంలో గోపా (గౌడ సంఘం) సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గూని లాల్ బహుదూర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా చండూరు మండల గోపా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా: వడ్డేపల్లి గోపాల్, కన్వీనర్‌గా: లవ్‌కుమార్ గౌడ్, కో-కన్వీనర్‌గా: మహేష్ గౌడ్ మరియు 5రుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

**సమావేశంలో చేసిన ప్రధాన తీర్మానాలు మరియు డిమాండ్లు:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ అభ్యర్థులకు సముచిత స్థానం కల్పిస్తూ టికెట్లు కేటాయించాలి.మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను గౌడ అభ్యర్థులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో చారిత్రక యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ప్రతిష్టించాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా గోపాధ్యాయులు దంతూరు సైదులు గౌడ్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గోపా ఉపాధ్యక్షుడు కారింగు భిక్షం గౌడ్, రాష్ట్ర నాయకులు నాకరి కంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, అలాగే చండూరు మండల ఉపాధ్యాయులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, తుమ్మలపల్లి , గొల్లగూడెం సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 04:** చౌటుప్పల్ లోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. దేవాలయ



కమిటీ అధ్యక్షుడు బడుగు జయప్రకాష్ పాల్గొన్నారు.

## వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 04:** వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణ మంతా చిన్ని కృష్ణులు,గోపికల రూపాలతో కళకళలాడింది. నర్సరీ నుండి రెండవ తరగతుల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కృష్ణుడి లీలలను ప్రతిబింబించే నృత్యాలు, భక్తి గీతాలు ఎంతగానో అలరించాయి. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన "ఉట్టి కొట్టే కార్యక్రమం" ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని పగలగొట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు మల్లికార్జున్ మాట్లాడుతూ — "మన సంస్కృతి, సాంప్రదాయాలను మరియు నైతిక విలువలను పిల్లలకు చిన్ననాటి నుంచే అందించడానికి పాఠశాలలో ఇటువంటి పండుగలను నిర్వహిస్తున్నాం. శ్రీకృష్ణుడి జీవనం మనకు ధర్మం, ప్రేమతత్వాన్ని నేర్పుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. మల్లేష్ ఉప ప్రధానోపాధ్యాయురాలు అస్మ,నాగరాజు, ముత్యాలు, విద్యాసాగర్, సాయి, అనిత, సునీత, శాంతి, రాజేశ్వరి,



సరిత, సింధు తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**మునుగోడు,సెప్టెంబర్ 4 (వెలుతురు ):** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి ఆశీస్సులతో గ్రామ



ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉట్టి కొట్టిన చిన్నారులకు బహుమతులను బీఆర్ఎస్ నాయకుడు ఐతగోని విజయ్ దాతగా అందించగా, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహగౌడ్ చేతుల మీదుగా చిన్నారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు,చాపల శ్రీను,వార్డు సభ్యుడు అబ్బనబోయిన బాలకృష్ణ,నారగోని జగన్,బొడ్డు నాగరాజుగౌడ్, ఎరసాని సైదులు, సంఘం నాయకులు, సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన

- తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు
- డా.గాదరి కిశోర్ కుమార్

**నూతనకల్ వెలుతురు సెప్టెంబర్ (4):** నూతనకల్ మండలంలోని ILR పంక్షన్ హాల్లో తాళ్ళసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చౌగోని లింగయ్య గౌడ్ గారి కుమారుడు వెంటేష్ - శిరీష గార్ల వివాహ వేడుకకు BRS పార్టీ శ్రేణులతో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

## పురుగుల మందు తాగిన నాగు కృష్ణయ్య మృతి

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 04:**

తుమ్మలగూడెం గ్రామానికి నాగు కృష్ణయ్య, తండ్రి బిక్షపతి, వయస్సు 60 సంవత్సరాలు, కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్నట్లు తెలిపారు. తేదీ 01.09.2026 మధ్యాహ్నం అందాజ మూడు గంటలకు పొలం దగ్గర పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉండగా, తేదీ 03.09.2026 రాత్రి సుమారు 08:20 గంటలకు మరణించాడు అనారోగ్య సమస్యల కారణంగా మనస్తాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి విచారణ చేపట్టడం జరిగింది.



# కాంగ్రెస్ అరాచకాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది.. ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు: బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్"

**కేశవపట్నం, వెలుతురు సెప్టెంబర్ 4:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, మహనీయుడు సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్లరంగు చల్లి అవమానించడాన్ని నిరసిస్తూ, అలాగే నల్గొండ జిల్లాలో బీజేపీ క్యాంపు కార్యాలయం మరియు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడిని ఖండిస్తూ కేశవ పట్నం మండల కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చా మండల శాఖ అధ్యక్షులు కనకం కుమారస్వామి మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం, సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఖండించారు.అలాగే నల్గొండ జిల్లాలో బీజేపీ క్యాంపు కార్యాలయంపై, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని అన్నారు. ఈ దాడిలో ఆయన తల్లి గాయపడటం అత్యంత అమానుషమని, మహిళల పట్ల కూడా కనీస గౌరవం లేకుండా కాంగ్రెస్ శ్రేణులు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ మాట్లాడుతూ, "ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి మా హెచ్చరిక. భారతీయ జనతా పార్టీ సహనాన్ని చేతకానితనంగా భావించవద్దు. హద్దుల్లో ఉండండి. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇప్పటికే గమనిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ, ప్రతిపక్షాలపై దాడులు చేయడం మానుకోవాలి. భారతీయ జనతా పార్టీ ఉద్యమించాలని నిర్ణయించుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మనుగడ ఉండదు. ప్రజల



సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందించడంపై దృష్టి పెట్టాలి. అరాచకాలు, గూండాయిజం, ప్రతీకార రాజకీయాలకు స్వస్తి చెప్పాలి" అని హెచ్చరించారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ మరింత ఉద్ధృతంగా పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ దండు కొమురయ్య , మాజీ ఎంపీపీ దొంగల రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ దాసరపు నరేందర్, బిజెపి సర్పంచ్లు వెన్నం మల్లేశం కొయ్యడ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ జంగ జైపాల్, కొయ్యడ అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మచెట్టు సంపత్ రావు,మండల ఉపాధ్యక్షులు ఎలుక పెల్లి సంపత్ , రాసమల్ల శ్రీనివాస్ , కార్యదర్శి గౌరవేణి శ్రీనివాస్ , బిజిలి సారయ్య, బోడ తిరుపతిరెడ్డి,మహిళ మోర్చాఅధ్యక్షురాలు చర్ల అనిత యువ మోర్చా మండల అధ్యక్షుడు బొజ్జ సాయి ప్రకాష్ బిజెపి సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి, మందాడి జగ్గారెడ్డి, రాజిరెడ్డి.

జాన పట్ల రాజిరెడ్డి దాసరి సంపత్,చర్ల శ్రీనివాస్ , శివారెడ్డి, వీరా అర్జున్, రంజిత్ శ్రీనాథ్ ,కుమార్ , వికాస్, సాయి, మైపాల్ ,బీజేపీ మండల నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, శక్తికేంద్ర ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.28 లక్షల మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో తారు రోడ్డు నిర్మాణం

- గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనలో నిధులు లేవని చేతులెత్తేసిన రోడ్లు భవనాల శాఖ...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేయర్ కోలగాని శ్రీనివాస్ చొరవతో తారురోడ్డు నిర్మాణం పూర్తి... తీరిన ప్రయాణికుల కష్టాలు....



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**

కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లి రైల్వే గేట్ మరియు ఆర్వోబీ ప్రాంతంలో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు ఎట్టకేలకు శాశ్వత ఉపశమనం లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన మేరకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ చొరవతో మున్సిపల్ సాధారణ నిధులు 28 లక్షలతో యుద్ధ ప్రాతిపదికన తారు రోడ్డు నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. కరీంనగర్ – చొప్పదండి మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీగలగుట్టపల్లి వద్ద సరైన రోడ్డు సౌకర్యం లేక గత కొంతకాలంగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఆర్వోబీ నిర్మాణ పనులు జరగాల్సి ఉండగా, కాంట్రాక్టర్‌కు 2028 వరకు గడువు ఉండటంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత బీఆర్ఎస్ పాలనా కాలంలో నిధుల కేటాయింపు, భూసేకరణలో జరిగిన తీవ్ర జాప్యం... నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కొనసాగుతున్న నిర్లక్ష్యంతో పరిస్థితి దారుణంగా తయారైంది. రోడ్డు వేయాల్సిన బాధ్యత కలిగిన ఆర్అండ్‌బీ శాఖ నిధుల కొరత పేరుతో చేతులెత్తేయడంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ప్రజల, ప్రయాణికుల బాధలు, దుస్థితిని గమనించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి, ఆర్వోబీ వద్ద వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ నిధులతో రోడ్డును తక్షణమే నిర్మించాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. కేంద్ర మంత్రి సూచనను వెంటనే అమలు చేసేందుకు ముందుకువచ్చిన మేయర్ శ్రీనివాస్, రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులను కేటాయించి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గత నాలుగు రోజుల మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన నిధులతో పనులను ప్రారంభించారు.రోడ్డు నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలు చోటుచేసుకోకుండా చూసేందుకు ఏకంగా అర్ధరాత్రి సమయంలోనూ స్వయంగా నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. పనులు పూర్తయ్యే వరకు మేయర్ కోలగాని శ్రీనివాస్ అక్కడే ఉండి దగ్గరుండి పర్యవేక్షించడం విశేషం.మేయర్ కోలగాని శ్రీనివాస్ తీసుకున్న ఈ చొరవ వల్ల స్వల్ప వ్యవధిలోనే తారు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో తీగలగుట్టపల్లి పరిసర ప్రాంత ప్రజలతో పాటు కరీంనగర్ – చొప్పదండి వైపు వెళ్లే వాహనదారులకు ప్రయాణం అత్యంత సౌకర్యవంతంగా మారింది. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, నగరంలోని ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.



# విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ ఆహ్వానితులే

- ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 4:**



సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం లో విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ ఆహ్వానితులే అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓంప్రకాష్ అన్నారు. ఈ నెల 6వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే మార్ట్, మహిళా ప్రాంగణం, బైపాస్ రోడ్, జైత్ర ఆసుపత్రి పైభాగంలో నిర్వహించనున్న విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యా హక్కు చట్టం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, విద్యావేత్తలు హాజరై వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. విద్యార్థుల హక్కులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఈ సదస్సు మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యారంగంపై ఆసక్తి గల వారు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, ఉపాధ్యాయులు కాశినాథ్, ఏసప్ప, సర్దార్, పాండురంగారెడ్డి, శివరాం నాయక్, సంతోష్, రవి, పండరీ, తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం....

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని , వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున 'సేవా సంకల్ప అభియాన్' జిల్లా కార్యశాల సన్నాహక సమావేశం జరిగింది . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సాయిని మల్లేశం పార్టీ శ్రేణులకు సేవా సంకల్పయాన్ ప్రోగ్రాంకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, ఆయన అంకిత భావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం సేవా సంకల్పంతో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు , సీనియర్ నాయకులు, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కన్నబోయిన ఓదెలు లు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సూచించిన, నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సాయిని మల్లేశం సూచించారు. సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంక టరెడ్డి సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పోలింగ్ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం కో కన్వీనర్ సంఘ నరేష్, గుంజేటి శివ , సుగుర్తి జగదీశ్వర చారి , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , వైద రామానుజం, పుప్పాల రఘు , దండు కొమురయ్య , కరివేద మహిపాల్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ లతోపాటు మండల , జోన్ అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు , కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంత్ శిరోమణి గురు రవిదాస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**




సమాజంలో కుల వివక్షత లేని సమసమాజ స్థాపన కోసం, సామాజిక సమరసత కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప ఆధ్యాత్మిక సంస్కర్త సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ అని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు. రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా బిజెపి జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జిల్లాలో బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం రోజున కరీంనగర్లో బిజెపి ఎస్సీ మోర్చా ముఖ్య నాయకులు, మండల బిజెపి నాయకులతో శుభ మంగళ కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రవిదాస్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు.

**జిల్లా వ్యాప్తంగా 'సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్'**

రవిదాస్ 650వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండల గ్రామ స్థాయిల్లో "సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్" పేరిట ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు , ప్రోగ్రాం కన్వీనర్ బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్" ప్రోగ్రాంలో భాగంగా ఎస్సీ మోర్చా నాయకులు ప్రతి గ్రామంలోని దళితవాడలను సందర్శించి, సంత్ రవిదాస్ బోధనలు, సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.క్షేత్రస్థాయిలో రవిదాస్ చిత్రపటాలతో శోభాయాత్రలు, ప్రత్యేక పూజా కార్యక్ర మాలు , పేదలకు వస్త్రదానం, అన్నదా నం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.నేటి యువతరానికి రవిదాస్ చూపిన భక్తి మార్గం, కుల రహిత సమాజ నిర్మాణంపై అవగాహన సదస్సులు ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు. సంతు రవిదాస్ జన్మస్థలం నుండి సేకరించిన పవిత్ర మట్టి కలశం జిల్లా కు తీసుకురావడం జరిగిందని , ఇట్టి కలశాన్ని ప్రతి మండలానికి తీసుక వెళ్లి , కలశ వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి మండలానికి కలశాన్ని అందజేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు బిజెపి కార్యాలయంపై దాడి చేసి, సంత్ రవిదాస్ చిత్ర పటం పై సిరా రంగు చల్లి అవమానించడాన్ని సాయిని మల్లేశం, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దళిత వ్యతిరేక చర్యలను బిజెపి ఎస్సీ మోర్చా అస్సలు సహించబోదని, రవిదాస్ మహారాజ్ కీర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా పదాధికారు లు, నియోజకవర్గ కన్వీనర్లు, ముఖ్య నాయకులు , కార్యకర్తలతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, గుంజేటి శివ, సుగుర్తి జగదీశ్వర చారి బీజేపీవైఎం జిల్లా అధ్యక్షులు సంఘు నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, వైదరామానుజం, పుప్పాల రఘు, దండు కొమురయ్య, కరివేద మహిపాల్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షులు: మోతే గంగారెడ్డి మండల, జోన్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఘనంగా శోభాయాత్ర

- ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**

నగరంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ మురళీ కృష్ణ మందిరంలో 'సుందర్ సత్సంగ్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణ, రాధ, గోపికల వేషధారణలో చిన్నారుల శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ శోభాయాత్రకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారుల వేషధారణను తిలకించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ పరమాత్మ బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, మానవతా విలువలను శ్రీకృష్ణుడు తన బోధనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతకు, సమాజంలో ఐక్యతకు దోహదపడతాయని మేయర్ తెలి పారు. చిన్నారులను సంప్రదాయ పండుగ లు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు చేరువ చేయ డం అభినందనీయమన్నారు.రాధాకృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు పాల్గొని నిర్వహించిన శోభాయాత్ర అందరినీ ఆకట్టుకుందని, ఇటువంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్ల కృష్ణ, కార్యదర్శి ఇ. సురేందర్ రావు, కోశాధికారి రాచర్ల వసంతం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జుక్కల్ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

- బస్సు డ్రైవర్ మృతి తీవ్రంగా కలిచివేసింది క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

జుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్-1 డిపోకు చెందిన బస్సు నంబర్ TS34Z0030 (ఎక్స్‌ప్రెస్), సర్వీస్ నంబర్ BCK3, హైదరాబాద్ నుంచి బిచ్కుంద వెళ్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో బిచ్కుంద సమీపంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది.ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బస్సులో మొత్తం 13 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డప్పటికీ కొంత మందికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. గాయప డిన ప్రయాణికులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు. అలాగే, ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితుల కు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశిం చారు.ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలను తెలుసుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారు లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# న్యాయవాద కమిషనర్లకు ఆచరణాత్మక మార్గదర్శిని పుస్తక ఆవిష్కరణ ఘనంగా

- యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరం: న్యాయమూర్తులు

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు సెప్టెంబర్ 4 :**

న్యాయవాది జి. అనిల్ కిరణ్ కుమార్ రచించిన 'న్యాయవాద కమిషనర్లకు ఆచరణాత్మక మార్గదర్శిని' పుస్తక ఆవిష్కరణ సభ కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయవా దులు, న్యాయశాఖ ప్రముఖులు, న్యాయవృత్తికి చెందిన పలువురు ప్రతినిధులు హాజరై రచయితను అభినందించారు.ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు వాకిటి రామకృష్ణారెడ్డి, జి.ఎం. మొహియుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మద్రాసు ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి కె. సురేందర్‌తో పాటు మాజీ అదనపు డీజీపీ, మాజీ సీబీఐ సంయుక్త సంచాల కులు వి. లక్ష్మీ నారాయణ, తెలంగాణ న్యాయ వాద మండలి అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ న్యాయవాద కమిషనర్ల పాత్ర న్యాయవ్యవస్థలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. న్యాయవాద కమిషనర్ల విధులు, బాధ్యతలు, ఆచరణలో ఎదురయ్యే అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అర్థమయ్యే రీతిలో పుస్తకాన్ని రచించడం వల్ల యువ న్యాయవాదులకు ఇది ఎంతో




ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.న్యాయరంగంలో ప్రవేశిస్తున్న వారికి ఈ పుస్తకం ఆచరణాత్మక మార్గదర్శకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత జి. అనిల్ కిరణ్ కుమార్‌ను న్యాయమూర్తులు, ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, న్యాయశాఖ ప్రముఖులు, న్యాయవృత్తికి చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంకులతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి

- పదివేల లోపు ర్యాంక్ నిబంధనను వెంటనే ఎత్తివేయాలి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

ర్యాంకులతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ విద్యార్థులకు మాత్రమే పదివేల ర్యాంక్ లోపు ఉండాలనే నిబంధన విధించడం వివక్షతో కూడుకున్నదని,ఇతర వర్గాల విద్యార్థులకు లేని నిబంధనను కేవలం బీసీ విద్యార్థులపై విధించడం సరికాదని ఆయన అన్నారు. ఈ నిబంధన కారణంగా మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ఆర్థికంగా వెనుకబడిన అనేకమంది బీసీ విద్యార్థులు పేరొందిన కళాశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ర్యాంకులతో సంబంధం లేకుండా



అర్హులైన బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని జాజుల లింగంగౌడ్ కోరారు.బీసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పదివేల ర్యాంక్ నిబంధనను వెంటనే రద్దు చేసి,ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తపస్ రంగారెడ్డి జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- సమాజఅభివృద్ధిలో గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైనది
- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 04:**

ఇబ్రహీంపట్నం తపస్ రంగారెడ్డి జిల్లాశాఖ ఆధ్వర్యంలో టీచర్లకు ఘనంగా సన్మానం ఇబ్రహీంప ట్నం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ హపాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపా ధ్యాయులు పిఎస్ హెచ్ఎంలు మోడల్ స్కూల్ టీచర్లకు కేజీ బీవీ టీచర్లుగురుకుల పాఠశాలల టీచర్లు పిడిలు ఎస్ ఏలు ప్రైమరీ స్కూల్ టీచర్లను కలిసి మొత్తం 90మంది టీచర్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథి మరియు ప్రధానవర్గ హాజరైన తె లంగాణ ప్రాంతం ఆర్ఎస్ ఎస్ కార్యవాహ కాచం రమేష్ జై.మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని వృత్తుల కంటే గొప్పది ఉపాధ్యాయ వృత్తి అని భారతదేశం త్వరలో విశ్వగురువుగా మారడం లో ఉపాధ్యాయుల పాత్రఎంతో ఉంటుందని దేశం అభివృద్ధి చెందాలని సమాజంలో రుగ్మతలు మారిపోవాలని ఉపాధ్యాయుల పాత్ర మరియు




కృషి ఎంతో ముఖ్యమని అన్నారు తపస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను స్వయంగా సెలెక్ట్ చే సి సన్మానం చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహించే సంఘం తపస్ అన్నారు తపస్ సంఘటన కార్యదర్శి కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ సమాజంలో ఎటువంటిమా ర్పుతీ సుకురావాలన్న ఆది ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని విద్యార్థులను ఛత్రపతి శివాజీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వామి వివేకా నంద సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి వీరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన టీచర్లు మరియు తపస్ రాష్ట్ర జిల్లామండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మరియు తపస్ కార్యకర్తలు దాదాపు250 మంది పాల్గొన్నారు



# సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

**శ్రావణమాసంలో భాగంగా శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని శ్రీ వీరాంజనేయ స్వామి సాయిబాబా దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మహాలక్ష్మి దేవి అనుగ్రహాలను తీసుకోవడం జరిగింది.**

# ఆరుట్ల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు



- శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 04:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆరుట్ల వేణుగోపాలస్వా మిదేవాలయంలో శ్రీకృష్ణుని ఊయలలో వేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం శ్రీకృష్ణుని ఊ యలలో ఊపుతూ గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ మహిళలు పాటలు పాడారు ఈ కా ర్యక్రమంలో గ్రామపెద్దలు మాడుగుల కృష్ణగౌడ్ కొంగర జనార్దన్ రెడ్డి వెంకట్ రెడ్డి దంటు మధు సూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ మాజీ ఎంపీపీ మంకు ఇందిర మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పున్నం రాము రావుల జంగయ్య మాడుగుల బాలమని కృష్ణగౌడ్ మొర్రి పద్మ ఐలయ్య లాలాగరి మన్నెమ్మ గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు

# శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 04:**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ నగర్ డివిజన్ లోని చెరుకుపల్లి కాలనీ, పాపయ్య నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.చెరుకుపల్లి కాలనీలో శ్రీ వంశీకృష్ణ యాదవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 32 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్ లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లోనూ స్థానిక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతియుతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం మరింత బలపడాలని, సంస్కృతి సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ దైవభక్తి మార్గంలో నడవాలని సూచించారు..అదేవిధంగా శ్రీకృష్ణుడి రూపంలో వేషధారణ ధరించిన బాలలతో పాటు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారికి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు,ఎంవీ రావు, జెపి కుమార్, కిషోర్, సురేష్ మరియు పాపయ్య నగర్ కమిటీ సభ్యులు రంగనాథ్, వెంకట్ రావు శ్రీనివాస్ రావు, తిరుమల రాజ్, గాజుల శ్రీనివాస్ లతో పాటు భక్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...




# శ్రీకృష్ణోదయం పుస్తకావిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు సెప్టెంబర్ 04:**

శ్రీకృష్ణుడి నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోగా మహేష్ పంతులు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం సిద్దోని గూడెం శివారులోని శ్రీ రాధా వేణుగోపాల స్వామి ప్రాచీన దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఇమ్మడి నాగేష్ సంకలనం చేసిన శ్రీ కృష్ణోదయం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. పరమాత్ముడు ధర్మసంస్థాపనార్థం యుగయుగాల్లో అవతరిస్తుంటాడని తెలిపారు. శ్రీకృష్ణుడు ధర్మరక్షణ కోసం అవతరించి ప్రజలకు భగవద్గీతను అందించారని వివరించారు. అందరూ భగవద్గీతను పాటించాలని అందులోని ధర్మసూమాన్ని గ్రహించి ఆచ



రించాలని సూచించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆందోళన ఒత్తిడి లేని ప్రశాంత జీవనం కోసం ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలన్నారు. శ్రీకృష్ణోదయం గ్రంథ సంకలన కర్త ఇమ్మడి నాగేష్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతాన్ని భగవద్గీత సారాన్ని ప్రజలు తెలుసుకునేందుకు ఈ గ్రంథాన్ని సంకలనం చేసినట్టు చెప్పారు. సిద్దోని గూడెం గ్రామ సర్పంచి ము




త్యాల అంజయ్య గ్రంథ సంకలన కర్త ఇమ్మడి నాగేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తోకల రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



# పాఠశాలల సమీపంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం

**ఐదుగురిపై కేసు నమోదు**

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 4 :**

పాఠశాలల పరిసరాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న ఐదుగురు దుకాణదారులపై శంకర్‌పల్లి పోలీసులు కేసులు నమోదు చేశారు. స్థానిక ఎస్హెచ్ఓ జి. రుద్వీర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... శంకర్‌పల్లి టౌన్ పరిధిలోని చేవెళ్ల రోడ్డులో గల తెలంగాణ మోడల్ స్కూల్, అలాగే రైల్వే స్టేషన్ సమీపంలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌కు 100 మీటర్ల లోపల ఉన్న కిరాణా, టిఫిన్, టీ షాపుల్లో శుక్రవారం మధ్యాహ్నం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల సమీపంలో ప్రభుత్వం నిషేధించిన గుట్కా, సిగరెట్ ప్యాకెట్లు, పొగాకు సంబంధిత పాన్ మసాలాలను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఆయా దుకాణాల నుంచి నిషేధిత ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలిగించేలా, చట్ట




విరుద్ధంగా వీటిని విక్రయిస్తు న్న ఐదుగురు షాప్ యజమానులపై కోట్పా చట్టం (COTPA Act-2003)తో పాటు భారతీయ న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్హెచ్ఓ వెల్ల డించారు. ఈ దాడుల్లో ఎస్హెచ్ఓ రుద్వీర్ కుమార్‌తో పాటు డబ్ల్యూఎస్ఐపీ (WSIP) ఆర్. మంజుల, పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజలు సమాచారం అందించాలి శంకర్‌పల్లి పోలీసులు**

పాఠశాలలు, విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎవరైనా చట్టవిరుద్ధంగా గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు వంటి పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్హెచ్ఓ హెచ్చరించారు.

పట్టణంలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ విక్రయాలు జరుగుతుంటే ప్రజలు నిర్భయంగా శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన కోరారు.

# మోకిలాలో కలకలం

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 4 :**

బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. బాధితుడు మరియు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బహదూర్‌పూర్ గ్రామానికి చెందిన ముడావత్ కిమ్యా (45) కూలి పనుల నిమిత్తం రెండేళ్ల క్రితం రంగారెడ్డి జిల్లా మోకిలా గ్రామానికి వలస వచ్చాడు. ఇక్కడ ఒక రూమ్ అద్దెకు తీసుకుని తన భార్య కవిత (37), కుమార్తెలు సునీత (16), సవిత (15), మరియు రశిషి (12)లతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. పిల్లలను స్థానిక పాఠశాలలో చదివిస్తూ, భార్యాభర్తలిద్దరూ కూలి పనులకు వెళ్తున్నారు.ఈ క్రమంలో ఆగస్టు 31న ఉదయం 10 గంటలకు కిమ్యా ఎప్పటిలాగే కూలి పనికి వెళ్లాడు. మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో తిరిగి రూమ్‌కు వచ్చి చూడగా భార్య కవిత కనిపించలేదు. స్కూలుకు వెళ్లిన ముగ్గురు పిల్లలు కూడా సాయంత్రం 6 గంటలైనా ఇంటికి తిరిగి రాలేదు. ఆందోళనకు గురైన కిమ్యా తన భార్య మొబైల్ నంబర్ (9063288651), కుమార్తె మొబైల్ నంబర్ (7842091646)లకు పలుమార్లు ఫోన్ చేయగా అవి స్విచ్ఛాఫ్ అని వచ్చాయి. గత నాలుగు రోజులుగా బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో , పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా వారి ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు కిమ్యా శుక్రవారం మోకిలా పోలీస్ స్టేషన్‌లో తన భార్య, ముగ్గురు పిల్లలను వెతికి న్యాయం చేయాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. వీరి ఆచూకీ తెలిసిన వారు వెంటనే మోకిలా పోలీసులను సంప్రదించాలని కోరారు.



### భర్తను హత్య చేసేందుకు పథకం..

# భార్య ప్రియుడితో పాటు మరో వ్యక్తి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన టౌన్ ఎస్ఐ లవ కుమార్...

**జహీరాబాద్ వెలుతురు, సెప్టెంబర్ 4:**

భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తి.. ఆమె భర్తను హత్య చేసేందుకు ప్రయత్నించిన ఘటన జహీరాబాద్‌లోని చెన్నారెడ్డి కాలనీలో ఆగస్టు 9న చోటుచేసుకుంది. ఈ కేసులో ఇద్దరు నిందితులను జహీరాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్. లవకుమార్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. కోహీర్ మండలం బిలాల్‌పూర్‌కు చెందిన కొనగారి వినయ్‌కుమార్‌కు సుమారు రెండేళ్ల క్రితం తోరమామిడి గ్రామానికి చెందిన బంటు స్వాతితో వివాహం జరిగింది. అయితే స్వాతికి వివాహానికి ముందే ఆమె బావ నాగరిగారి ప్రవీణ్‌కుమార్‌తో ప్రేమ వ్యవహారం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వివాహం అనంతరం కూడా వారి మధ్య సంబంధం కొనసాగినట్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న వినయ్‌కుమార్ భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో ప్రవీణ్‌కుమార్ తరచూ వినయ్‌కుమార్‌కు ఫోన్ చేసి బెదిరిస్తూ, వాయిస్ మెసేజ్‌లు, ఫొటోలు పంపుతూ మానసికంగా వేధించినట్లు పోలీసులు తెలిపారు. వినయ్‌కుమార్‌ను హత్య చేస్తే తమకు అడ్డంకి ఉండదని భావించిన ప్రవీణ్‌కుమార్.. తన బంధువు మరో ప్రవీణ్‌కుమార్‌తో కలిసి హత్యకు పథకం వేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆగస్టు 9న రాత్రి ఇద్దరూ చెన్నారెడ్డి కాలనీకి వెళ్లి వినయ్‌కుమార్‌తో గొడవకు దిగారు. అనంతరం A-2 ప్రవీణ్‌కుమార్ వినయ్‌ను వెనుక నుంచి పట్టుకోగా.. A-1 నాగరిగారి ప్రవీణ్‌కుమార్ కత్తితో అతని వీపుపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో వినయ్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ఘటనపై జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 344/2026, BNS సెక్షన్ 109 r/w 3(5) కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ లవకుమార్ తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 1000 రోజుల పాలనకు జహీరాబాద్ లో ఘనంగా వేడుకలు

- పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 బైకులతో విజయవంతమైన బైక్ ర్యాలీ...
- ఎన్నికల హామీల్లో దాదాపు అన్నీ అమలు చేశాం: డా. చంద్రశేఖర్....

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన దాదాపు ప్రతి హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ అన్నారు. మిగిలిన కొద్దిపాటి హామీలను కూడా త్వరలో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేపట్టి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జహీరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు వెయ్యి బైకులతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సామాన్యులకు లబ్ధి చేకూరుస్తోందన్నారు. ప్రజా పాలనతో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ర్యాలీలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు మహమ్మద్ యూనుస్, అశోక్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, సువర్ణ-మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, పవన్ రాథోడ్, పట్టణ అధ్యక్షుడు ముజాఫ్ఫర్ హుస్సేన్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### 24 గంటల్లోనే ఇంటి దొంగతనం

# కేసు ఛేదించిన జహీరాబాద్ టౌన్ పోలీసులు

- వివరాలు వెల్లడించిన టౌన్ ఎస్ఐ లవ కుమార్...

**జహీరాబాద్ వెలుతురు, సెప్టెంబర్ 04:**

ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీకి పాల్పడిన మహిళను జహీరాబాద్ టౌన్ పోలీసులు 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితురాలి నుంచి చోరీకి గురైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్. లవకుమార్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. వారు తెలిపిన కథనం ప్రకారం..జహీరాబాద్ పట్టణంలోని అహ్మద్‌నగర్‌కు చెందిన షకీల్ పాషా ఇంట్లో సెప్టెంబర్ 3న మధ్యాహ్నం సమయంలో ఎవరూ లేని విషయాన్ని గుర్తించిన జయశ్రీ అనే మహిళ ఇంటి తలుపును రాడ్డు, స్క్రూడ్రైవర్ సహాయంతో పగులగొట్టి లోపలికి ప్రవేశించింది. అనంతరం బీరువా తాళాన్ని కూడా ధ్వంసం చేసి అందులో ఉన్న రెండు మాసాల నల్లపూసల దండలు, సుమారు 20 తులాల వెండి పట్ట గొలుసులు, రెండు వెండి కాళ్ల కడియాలు దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు.బాధితుడి ఫిర్యాదుతో జహీరాబాద్ టౌన్ పోలీసులు క్రైమ్ నంబర్ 380/2026, BNS సెక్షన్ 331(3), 305 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ ఆధ్వర్యంలోని పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టగా.. నిందితురాలు జయశ్రీని 24 గంటలు పూర్తికాకముందే గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.ఆమె నుంచి చోరీకి గురైన ఆభరణాలను రికవరీ చేసి, నిందితురాలిని అరెస్ట్ చేసిన అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు జహీరాబాద్ టౌన్ పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కాంగ్రెస్ దగా పాలనకు వంటా వార్పుతో నిరసన

- 1000 రోజుల పాలనలో హామీలను విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం...
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు....

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు జహీరాబాద్‌లో వంటా వార్పు నిర్వహించారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు వారం రోజులపాటు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మూడో రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలోని లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ మోర్ సూపర్ మార్కెట్ వద్ద ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు వంటా వార్పు చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు.అలాగే వృద్ధులకు రూ.4 వేల, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి ఆ హామీలను కూడా విస్మరించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మాణిక్‌రావు అన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ షబానా తంజీం, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# కొండా సురేఖను భర్తరఫ్ చేయడం బీసీలను అవమాన పర్చడమే

**మోత్కూరు, సెప్టెంబర్ 04, వెలుతురు :**

బడుగు బలహీన వర్గాలకు చెందిన , పద్మశాలి ఆడబిడ్డ కొండా సురేఖను రాజకీయంగా ఎదగనివ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేశారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ఆరోపించారు. శుక్రవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత 3 దశాబ్దాలకుపైగా ఎంపీటీసీ నుంచి ఎమ్మెల్యే, మంత్రి దాకా అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు చట్టసభలలో సముచిత స్థానం కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావోస్తున్న రిజర్వేషన్ కల్పించపోవడంతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి సురేఖను రాష్ట్ర క్యాబినెట్ నుంచి అక్రమంగా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సురేఖ భర్తరఫ్ చేయడం చూస్తుంటే ఇది బీసీ సామాజిక వర్గాన్ని అవమాన పర్చడమేనని అన్నారు. త్వరలో నియమించే మంత్రి పున: విస్తరణలో బీసీలకు సముచితం స్థానం కల్పించాలని నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు జె ఉప్పలయ్య పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా అవిశెట్టి మధు నియామకం

**మోత్కూర్,సెప్టెంబర్ 04,వెలుతురు :**

శుక్రవారం నాడు మోత్కూరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో మోత్కూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్ మరియు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మోత్కూర్ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా అవిశెట్టి మధును నియమించి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదిగా నియామాక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా అవిశెట్టి మధు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మోత్కూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నాగేష్,కురుమిళ్ళ ప్రమీల రాములు మార్కెట్ డైరెక్టర్ MD.సమిరుద్దీన్ మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, మండల నాయకులు తండ సత్తయ్య,దుర్గయ్య NSUI మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట్ల శ్రీను,బిసు రాహుల్,బుషిపాక నరేష్ బోల్లపెల్లి శ్రావణ్,ఎడ్ల రఘు,సాయి, అన్నపు గోపి,కొలిపాక ఉపేందర్,అన్నెపు సురేష్, బుర్ర శ్యాంప్రసాద్, దోడ వెంకటేష్, ఉదయ్,తొట్ల వెంకటేష్, దోరపల్లి బుగ్గరాములు,కోళ్ల శివ, మచ్చగిరి,అవిశెట్టి అఖిల్,పూసల కార్తీక్,నూనెమెంతులా సాయి హర్షిత్త,టంగుటూరి అజయ్ పాల్గొన్నారు.



# మోత్కూరు యాదవ సంఘం ఆధ్వర్యం లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**మోత్కూర్, సెప్టెంబర్ 04,వెలుతురు :**

మోత్కూర్ మున్సిపాలిటీలో యాదవ సంఘం ఆధ్వర్యం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రతీ ఏటా నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు . ఈ సారి ఉట్టి విజేతగ పురుగుల రమేష్ నిలిచారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పురుగుల మల్లయ్య,యాదవ సంఘం నాయకులు జంగ శ్రీను,పురుగుల వెంకన్న, జంగ వెంకటనర్సయ్య, మర్రి వెంకన్న,పురుగుల రాములు,జంగ నర్సయ్య, జంగ సతీష్,అవిశెట్టి స్వామి,అవిశెట్టి రాజులు, వడకాల యాదగిరి,పురుగుల రమేష్,పురుగుల శ్రీను,వడకల కిషన్,అవిశెట్టి వెంకన్న,అవిశెట్టి ముత్యం,నల్ల పక్కిర్,పురుగుల మారయ్య, అవిశెట్టి రాములు, జంగ రామలింగం,అవిశెట్టి చంద్రయ్యా,అవిశెట్టి ఎర్ర రామలింగం, జంగ శివ,పురుగుల కృష్ణా,పురుగుల గణేష్,పురుగుల, నవీన్,పురుగుల,కిష్టయ్య,అవిశెట్టి పక్కిర్,తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయులుగా పుట్ట వేణు

**మోత్కూర్, సెప్టెంబర్ 04,వెలుతురు :**


ఆత్మకూర్ (ఎం ) జిల్లా ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పని చేస్తున్న మోత్కూర్ వాస్తవ్యుడు పుట్ట వేణు యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. రేపు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డీ. ఈ. వో చేతుల మీదుగా అవార్డు ను అందుకోనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు పట్ల మోత్కూర్ వారి పూర్వ విద్యార్థి శాఖా గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి, ఇతర విద్యార్థులు, సన్నిహితులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

### పెద్దకాపర్తి వద్ద ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్

# — కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆత్మీయ కలయిక..

**నల్లగొండ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 04:**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు, నల్లగొండ జిల్లా పెద్దకాపర్తి సమీపంలో మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని ఆత్మీయంగా కలుసుకున్నారు..ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలు కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చటించుకుంటూ, టీ తాగుతూ స్నేహపూర్వకంగా సమయాన్ని గడిపారు.. అనంతరం నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువురు ఎమ్మెల్యేలను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు..



## తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవు..

# శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలాయి

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారికి బీజేపీ మహిళా మోర్చా వినతిపత్రం
- తుక్కుగూడలో నర్సుపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష వేయాలి.. బాధిత కుటుంబానికి ₹1 కోటి ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి!
- వర్షిత్ రెడ్డి తల్లిగారిపై దాడి చేసిన కాంగ్రెస్ మేయర్, గూండాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి: బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి డిమాండ్.



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు భద్రత పూర్తిగా గాలిలో దీపంగా మారిందని, శాంతిభద్రతలు తీవ్రంగా క్షీణించాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకూ పెరిగిపోతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, దాడులను నిరసిస్తూ శుక్రవారం రాజ్ భవన్‌లో గౌరవ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారిని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం (మెమోరాండం) అందజేసింది. ఈ బృందంలో బీజేపీ తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.గవర్నర్ గారిని కలిసిన అనంతరం డాక్టర్ మేకల శిల్పారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఆగస్టు 28న తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆసుపత్రిలో నర్సుగా సేవలందిస్తున్న గిరిజన యువతిపై మహమ్మద్ సనావుల్లా ఖాన్ అనే దుర్మార్గుడు అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి, హత్య చేసిన ఘోర ఉదంతాన్ని గవర్నర్ గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తండ్రి లేని నిరుపేద కుటుంబంలో ఆ అమ్మాయి సంపాదనే ఏకైక ఆధారంగా బతుకుతున్న కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ₹1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, బాధితురాలి తల్లికి గానీ, సోదరుడికి గానీ ప్రభుత్వ ఉద్యోగం కల్పించి పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిందితుడైన మహమ్మద్ సనావుల్లా ఖాన్‌కు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే ఉరిశిక్ష పడేలా చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఇంట్లో లేని సమయం చూసి.. స్థానిక కాంగ్రెస్ మేయర్, ఆయన అనుచరులు రౌడీ మూకలతో కలిసి వారి ఇంట్లో చొరబడి దాష్టీకానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు, వృద్ధురాలైన వర్షిత్ రెడ్డి తల్లిగారిపై భౌతిక దాడికి దిగడం అత్యంత హేయమైన చర్య అన్నారు. దాడికి సంబంధించిన స్పష్టమైన సీసీటీవీ ఆధారాలు ఉన్నప్పటికీ, స్వయంగా బాధితురాలు ఫిర్యాదు చేసినా అధికార పార్టీకి చెందిన మేయర్ అనే కారణంతో పోలీసులు ఇంతవరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ గూండాలు సృష్టించిన భయాందోళనల వల్ల వర్షిత్ రెడ్డి తల్లిగారు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై గుండెపోటు (Heart Stroke) రావడంతో ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ దాడికి కారకులైన కాంగ్రెస్ మేయర్, ఆయన రౌడీ మూకలపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని గవర్నర్ గారిని కోరామన్నారు.హోం శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో మహిళలపై నేరాల రేటు దాదాపు రెట్టింపు అయిందని శిల్పారెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలపై నేరాలకు సంబంధించి ఏకంగా 24,945 కేసులు నమోదు కావడం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇందులో 5,940 లైంగిక దాడులు (Sexual Assault), 2,945 అత్యాచారాలు, 3,145 పోక్సో (POCSO) కేసులు, 1,735 మైనర్ల అపహరణ కేసులు ఉండటం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. మైనర్లపై నేరాల (POCSO) విషయంలో తెలంగాణ దేశంలోనే 2వ స్థానంలో, మహిళలపై డిజిటల్ వేధింపులలో దేశంలోనే 4వ స్థానంలో నిలవడం సిగ్గుచేటన్నారు. ఓటు బ్యాంకు, మైనారిటీ బుజ్జగింపు రాజకీయాల కోసమే ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లకు వెళ్లి మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే కౌన్సిలింగ్, రాజీ పేరిట కాలయాపన చేస్తున్నారే తప్ప దోషులను శిక్షించడం లేదన్నారు. రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, షీ టీమ్స్ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న మహిళా వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ బాలికల హాస్టళ్లలో కట్టుదిట్టమైన భద్రతను మెరుగుపరచాలని, రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నర్ గారికి విజ్ఞప్తి చేసినట్లు డాక్టర్ మేకల శిల్పారెడ్డి వెల్లడించారు.

## ఇతర పార్టీల నాయకులతో నిండిన బీఆర్ఎస్..

# కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అనడం హాస్యాస్పదం



**ములుగు, వెలుతురు సెప్టెంబర్ 4:**

ఇతర రాజకీయ పార్టీల నుంచి వచ్చిన నాయకులను పెద్ద ఎత్తున చేర్చుకుని బీఆర్ఎస్ నానాజాతి సమితిగా మారిందని, అలాంటి పార్టీ కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అంటూ విమర్శించడం హాస్యాస్పదమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మండిపడ్డారు. టీడీపీ నుంచి వచ్చిన నాయకులతో బీఆర్ఎస్ నిండిపోయినప్పుడు ఆ పార్టీని కూడా 'పచ్చ పార్టీ' అనాలా అని ప్రశ్నించారు. గురువారం ములుగు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సీతక్క బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ ఇతర పార్టీల నాయకుల గురించి మాట్లాడే ముందు తన పార్టీ చరిత్రను ఒక్కసారి చూసుకోవాలని మంత్రి సూచించారు. బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు లేరా అని ప్రశ్నించారు. మీ పార్టీలోకి వస్తే పవిత్రులు, పక్క పార్టీలోకి వెళితే అనైతికులా అని ప్రశ్నించారు. ఇదేనా మీ రాజకీయ సంస్కారం అని నిలదీశారు.టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన నాయకులు ఎంతమంది ఉన్నారో ప్రజలకు తెలుసన్నారు. మీ పార్టీలో టీడీపీ నుంచి వచ్చిన వారు ఉన్నప్పుడు మీ పార్టీని పచ్చ పార్టీ అనాలా అని ప్రశ్నించారు. అసలు కేసీఆర్ రాజకీయ ప్రస్థానం ఏ పార్టీ నుంచి ప్రారంభమైందో గుర్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక రోడ్లపైకి వచ్చి నిరసనల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం మీకు ఉందా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల కడుపు నింపే విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు లక్ష ఇళ్లు ఇవ్వలేకపోయారని, కానీ ప్రజా ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని చెప్పారు. ప్రతి అర్హుడైన పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మీ పాలనలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే ఆలోచన కూడా లేదని విమర్శించారు. తమ ప్రభుత్వం రైతులకు సన్నవడ్లకు బోనస్ ఇచ్చి, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, అదే సన్నబియ్యాన్ని పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తోందని చెప్పారు. పేదవాడు కడుపునిండా అన్నం తింటుంటే మీకు ఓర్వలేకపోతున్నారు. పేదల సంక్షేమం చూస్తే మీకు ఎందుకు ఈ అసహనం అని ప్రశ్నించారు.సామాన్య కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కరెంట్ బిల్లు చెల్లించకపోతే పేదల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసిన రోజులు ప్రజలు మర్చిపోలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, చేయకపోతే మెడ నరుక్కుంటానని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. దళితులకు ఇచ్చిన హామీల సంగతేంటని నిలదీశారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అన్నారు, ఉచిత ఎరువులు ఇస్తామని అన్నారు కానీ ఆ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దళిత, గిరిజన కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పారని, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గ్రామాలకు వెళ్లి చూడాలని, పల్లెల్లో తిరిగి చూడాలని మంత్రి సీతక్క సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో, ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎంత లబ్ధి జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు.ప్రతిపక్షంగా ఉండటం అంటే ప్రభుత్వంలోని ప్రతి పనిని అడ్డుకోవడం కాదన్నారు. ప్రజలకు మంచి జరిగే అంశాల్లో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించి, ప్రభుత్వానికి మంచి సూచనలు చేయాలని సూచించారు. కానీ ప్రజలకు మేలు జరిగే ప్రతి కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో చూసి అడ్డుకోవడం ఎలాంటి రాజకీయమని ప్రశ్నించారు.నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఏ గ్రామానికి వెళ్లి అడిగినా, ఏ మండలంలో లబ్ధిదారుల వివరాలు చూసినా ప్రభుత్వ పథకాల అమలుపై లెక్కలతో సహా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు."మేం రైతు రుణమాఫీ చేశాం. సన్నవడ్లకు బోనస్ ఇచ్చాం. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాం. మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. చేసిన ప్రతి పనికి లెక్కలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు పదేళ్లలో ఏం చేశారో మాత్రం లెక్కలతో చెప్పండి" అని సవాల్ విసిరారు.మండలాల వారీగా లబ్ధిదారుల జాబితాలతో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. రైతు రుణమాఫీ, పంట బోనస్, సంక్షేమ పథకాలు, ఉద్యోగాల కల్పన.. ఏ అంశంపైనైనా చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో కూడా చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో ఎందుకు సహకరించడం లేదో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని నిలదీశారు.ప్రజా ప్రభుత్వం నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు.అనవసరంగా చిల్లర రాజకీయాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు మంత్రి సీతక్క హెచ్చరించారు. వ్యక్తిగతంగా అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. తమ నాయకులను, ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా దూషిస్తూ, కించపరిచేలా పోస్టర్లు వేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. రాజకీయాలు హుందాగా, గౌరవప్రదంగా ఉండాలని అన్నారు."మా కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దు. మేము సహనంతో ఉన్నామని చేతకానితనంగా భావించవద్దు. మా కార్యకర్తల సహనం కోల్పోతే నష్టం మీకే జరుగుతుంది. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని పాడు చేయాలని చూస్తే ప్రజాస్వామ్యబద్ధంగానే గట్టిగా సమాధానం చెబుతాం" అని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సమావేశంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురేఖను తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వం

.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరవచ్చనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు. పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకోబోమని.. వారిలో ఒకరిద్దరికి తప్ప మిగతా ఎవరికీ గులాబీ తలుపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో, కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆయన సరికొత్త బాంబు పేల్చారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కూడా జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా ఆయనను బీఆర్ఎస్‌లోకి తీసుకోమని చెప్పారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే అది పూర్తిగా డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని సంచలన ఆరోపణలు చేశారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన ఆయన... రాబోయే శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, ముఖ్యంగా 22ఏ భూముల స్కామ్‌ను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నా.. ఆయనను తమ పార్టీలోకి తీసుకోబోమని జగదీశ్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి రావాలని ప్రయత్నాలు చేశారని పేర్కొన్న మాజీ మంత్రి.. అయినప్పటికీ ఆ ప్రయత్నాలను తమ పార్టీ తిరస్కరించిందని గుర్తుచేశారు. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని జగదీశ్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో పలువురు నేతలు బీఆర్ఎస్‌పై, పార్టీ నాయకత్వంపై నేరుగా విమర్శలు చేశారని.. అలాంటి వారిని తిరిగి పార్టీలోకి తీసుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన జగదీశ్‌రెడ్డి.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బర్తరఫ్ చేయాల్సింది కొండా సురేఖను కాదని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీఎం పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంపై కొండా కుటుంబం అవినీతి ఆరోపణలు చేసిందని.. వాటిపై చర్యలు తీసుకోకుండా కొండా సురేఖపై చర్యలు తీసుకున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాలకు పాల్పడుతోందని తాము ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఆధారాలు పంపించామని పేర్కొన్నారు. అయితే ఇవన్నీ బీఆర్ఎస్ నేత చేసిన ఆరోపణలేనని, వాటిపై సంబంధిత సంస్థల అధికారిక నిర్ధారణ వెలువడలేదని గమనించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులుగా ప్రజలను మోసం చేస్తోందని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ తీవ్ర అంతర్గత సంక్షోభంలో ఉందని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం గోదావరి, కృష్ణా నదుల్లో నీటి లభ్యత ఉన్నందున కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. ఆ దాడులపై ఈడీ ఎందుకు స్పష్టమైన ప్రకటన చేయలేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మద్దతు ఉందని ఆరోపించారు. శాసనసభ ఎథిక్స్ కమిటీ నిజాయితీగా వ్యవహరించాలని జగదీశ్‌రెడ్డి కోరారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగకపోయినా.. రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్ జరిగే అవకాశం ఉందని జగదీశ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, డీలిమిటేషన్ ద్వారా ఆ రాజకీయ పరిస్థితి నుంచి బయటపడవచ్చని చంద్రబాబు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# సమ్మక్క సాగర్‌కు త్వరగా ఎన్‌ఓసీ ఇవ్వాలి

**న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 4:**

సమ్మక్క–సారక్క బ్యారేజీగా పిలిచే సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతిని (ఎన్‌ఓసీ) వీలైనంత త్వరగా జారీ చేయాలని తెలంగాణ నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని కోరారు. ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం చెల్లిస్తుందని, అవసరమైతే పరిహార నిధులను ముందుగానే జమ చేసేందుకు కూడా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, పరస్పర సహకారం, సంప్రదింపుల ద్వారా పెండింగ్ అంశాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి (సెప్టెంబర్ 3న) గురువారం రోజున న్యూఢిల్లీలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సమ్మక్క సాగర్‌కు సంబంధించిన అంతర్రాష్ట్ర అంశాలు, బ్యాక్‌వాటర్ ప్రభావం, ముంపునకు గురయ్యే భూములు, నివాస గృహాలు, బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఛత్తీస్‌గఢ్ నుంచి పెండింగ్‌లో ఉన్న ఎన్‌ఓసీ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.సమ్మక్క సాగర్ బ్యారేజీలో పూర్తి జలాశయ మట్టం వరకు నీటిని నిల్వ చేసి, ప్రాజెక్టు నిర్దేశిత సాగునీటి ప్రయోజనాలను రైతులకు అందించేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సహకరించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. ముంపు ప్రభావిత కుటుంబాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం భూములు, ఇళ్లు, ఇతర ఆస్తులకు పరిహారాన్ని అంచనా వేసి పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. "ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం చెల్లిస్తుంది. అవసరమైతే పరిహారానికి అవసరమైన నిధులను ముందుగానే జమ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.బ్యారేజీలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకునేందుకు వీలుగా ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఎన్‌ఓసీ జారీ చేయాలి. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షిస్తూ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై సమ్మక్క సాగర్ బ్యారేజీని నిర్మించారు. మొత్తం 1,143 మీటర్ల పొడవున్న ఈ బ్యారేజీకి 59 రేడియల్ గేట్లు ఉన్నాయి. పూర్తి జలాశయ మట్టం—ఎఫ్ఆర్ఎల్ (Full Reservoir Level) +83 మీటర్ల వద్ద 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా దీనిని రూపొందించారు. సాగునీటి అవసరాల కోసం గోదావరి నది నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశ పరిధిలోని 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం సమ్మక్క సాగర్ ప్రధాన ఉద్దేశం. అసలు నీటి వనరు నుంచి తగినంత నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ఆయకట్టుకు సమ్మక్క సాగర్ ద్వారా నమ్మకమైన సాగునీటి సరఫరా కల్పించనున్నారు. దీనికితోడు రామప్ప–పాకాల అనుసంధాన కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించనున్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పరిధిలోని కొంత ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు మార్గమధ్యంలోని గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో భాగంగా ఉందన్నారు.సమ్మక్క సాగర్ ద్వారా శ్రీరాంసాగర్ రెండో దశ పరిధిలోని ఐదు జిల్లాల్లో మొత్తం 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రతిపాదించారు. ఇందులో సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,111 ఎకరాల ఆయకట్టు ఉందని ఆయన వివరించారు.రామప్ప–పాకాల అనుసంధాన కాలువ కింద ములుగు జిల్లాలో 8 వేల ఎకరాలు, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో 22 వేల ఎకరాలు కలిపి మొత్తం 30 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించనున్నారు. ఈ విధంగా పాత ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు కొత్త ప్రాంతాలకు సాగునీరు అందించే కీలక ప్రాజెక్టుగా సమ్మక్క సాగర్ నిలవనుందని ఆయన తెలిపారు.



### ఛత్తీస్‌గఢ్ ఎన్‌ఓసీతోనే మిగిలిన అనుమతులకు మార్గం

సమ్మక్క సాగర్‌కు మూలమైన పి.వి. నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009లో అనుమతి లభించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం చేపట్టిన రీ–ఇంజినీరింగ్‌లో భాగంగా బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ప్రాజెక్టుకు 2017లో పరిపాలనా అనుమతులు మంజూరు కాగా, 2020లో దీనికి సమ్మక్క సాగర్‌గా నామకరణం చేశారు. 2024 డిసెంబర్‌లో సవరించిన పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయని ఆయన తెలిపారు.ప్రాజెక్టుకు 2020లో పర్యావరణ అనుమతి లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికను 2021 ఆగస్టులో కేంద్ర జల సంఘానికి సమర్పించారు. ఇప్పటికే పలు సాంకేతిక అనుమతులు లభించినప్పటికీ, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్‌ఓసీ రాకపోవడంతో అంతర్రాష్ట్ర అంశాల పరిశీలన పెండింగ్‌లో ఉంది. బ్యారేజీలో పూర్తిస్థాయి నీటి నిల్వతోపాటు మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అనుమతి ఇప్పుడు అత్యంత కీలకంగా మారిందని ఆయన పేర్కొన్నారు.

### బ్యాక్‌వాటర్ అధ్యయనానికి రూ.9.883 కోట్లు

సమ్మక్క సాగర్ బ్యారేజీ కారణంగా ఛత్తీస్‌గఢ్‌లో ఏర్పడే బ్యాక్‌వాటర్ ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.988.30 లక్షలు, అంటే రూ.9.883 కోట్లను బీజాపూర్‌లోని ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు చెల్లించింది. ఈ మొత్తాన్ని 2026 ఏప్రిల్ 29న విడుదల చేసింది.పూర్తి జలాశయ మట్టం, అత్యధిక వరద నీటిమట్టానికి సంబంధించిన డీజీపీఎస్ సర్వేలు పూర్తయ్యాయని ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖ 2026 ఆగస్టు 7న తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. ప్రస్తుతం లైడార్ డ్రోన్ సర్వేలతోపాటు క్షేత్రస్థాయి సమాచార సేకరణ కొనసాగుతున్నట్లు వెల్లడించింది. ఈ అధ్యయనాల ఆధారంగా ముంపు ప్రభావిత ప్రాంతాలు, భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల వివరాలను నిర్ధారించి పరిహార ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనున్నారు.

### ఎన్‌ఓసీ కోసం నిరంతర సంప్రదింపులు

సమ్మక్క సాగర్ ఎన్‌ఓసీ అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలోనూ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో పలుమార్లు చర్చించారు. 2025 సెప్టెంబర్ 22న రాయ్‌పూర్‌లో జరిగిన సమావేశంలో ప్రాజెక్టు ప్రాధాన్యం, తెలంగాణ రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం 2026 జూన్ 11న హైదరాబాద్‌లో మరోసారి సమావేశమై ఎన్‌ఓసీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

ఆ ప్రయత్నాలకు కొనసాగింపుగా న్యూఢిల్లీలో తాజాగా భేటీ అయి, నిరభ్యంతర పత్రాన్ని సాధ్యమైనంత త్వరగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ముంపు ప్రభావిత కుటుంబాల హక్కులు, ప్రయోజనాలను సంపూర్ణంగా పరిరక్షిస్తూనే సమ్మక్క సాగర్ ద్వారా నిర్దేశించిన సాగునీటి ఫలాలను రైతులకు అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, నిరంతర సంప్రదింపుల ద్వారా పెండింగ్ అంశాలను పరిష్కరించి, సమ్మక్క సాగర్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కోరారు.

# ఇంటర్ విద్యను తీసేయడమంటే కొరివితో తలగొక్కున్నట్టే!

- మెడకాయ మీద తలకాయ ఉన్నోడెవడూ ఇంటర్ విద్యను రద్దు చేయాలనుకోడు: కవిత
- సీఎం రేవంత్ తీరు చూస్తే తుగ్లక్ కూడా సిగ్గుపడాల్సిందే..
- ఇంటర్ విద్యను టచ్ చేస్తే 2028 దాకా సీఎంగా ఉంటారో లేదో చూసుకోవాలి: జేఏసీ హెచ్చరిక
- 'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్' సదస్సులో సర్కార్ తీరుపై భగ్గుమన్న వక్తలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

మెడకాయ మీద తలకాయ ఉన్నోడు ఎవరూ ఇంటర్మీడియట్ విద్యను తీసేస్తామని అనరని టిఆర్ఎస్ నేత, తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇంటర్ విద్య విధానంపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడతాడని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని మీడియా అకాడమీలో శుక్రవారం జరిగిన 'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్' జంగ్ సైరన్ సదస్సులో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని సర్కార్ తీరుపై నిప్పులు చెరిగారు. దేశంలోనే నంబర్ వన్ గా ఉన్న ఇంటర్ విద్యను టచ్ చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### తుగ్లక్‌ను మించిన పాలకుడు!

సదస్సులో కవిత మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను తీసేయాలన్న ముఖ్యమంత్రి నిర్ణయంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పిచ్చి పనులు చేసే పాలకుడిని గతంలో తుగ్లక్ అనేవారని, ఇప్పుడు రేవంత్ రెడ్డిని అలాగే అనాల్సి వస్తోందని మండిపడ్డారు. కీలకమైన నిర్ణయాలు తీసుకునే ముందు మేధావులు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాలని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బెడిసికొడుతాయన్నారు. మీటింగ్‌లో సడన్‌గా ఈ ఏడాది నుంచి ఇంటర్ అడ్మిషన్లు ఉండవని సీఎం అంటారని, రెండు రోజులకే ఇంటర్ బోర్డు అడ్మిషన్ల ప్రక్రియ ఇస్తుందని.. దీన్నిబట్టి ముఖ్యమంత్రి మాటకు ఎంత విలువ ఉందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. సీఎం పదవికి ఉన్న డిగ్నిటీని కాపాడాలని హితవు పలికారు.

### కొరివితో తలగొక్కున్నట్టే..

ఇంటర్మీడియట్ విద్యను తీసేయాలనుకోవడం కొరివితో తలగొక్కునట్లేనని కవిత హెచ్చరించారు. ఇప్పుడున్న ఇంటర్ విద్యతో ఎలాంటి సమస్య లేదని, దాన్ని మార్చాల్సిన అవసరం లేదన్నారు. మన ఇంటర్ విద్య పటిష్టంగా ఉండటంతోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల్లో ఉన్న ఇంజనీర్లలో తెలుగువాళ్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. తాను కూడా ఇంటర్ విద్య ద్వారా ప్రయోజనం పొందిన వ్యక్తినేనని గుర్తుచేశారు. ఈ ఏడాది మాత్రమే ఇంటర్ ఉంటుందని, వచ్చే ఏడాది ఉండకపోవచ్చని సీఎం చెబుతున్నారని, ఇంటర్ విద్య లేకుంటే విద్యార్థుల తల్లిదండ్రులే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే భయమవుతోందని, ఇంజనీరింగ్ విద్య వేస్ట్ అనడం, వైట్ కాలర్ జాబ్స్ వదిలేసి బ్లూ కాలర్ జాబ్స్ వెతుక్కోవాలని అనడం సరికాదన్నారు. విద్యా కమిషన్, కేకే కమిషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడిన ఆమె.. పొలిటికల్ విల్ ఉంటే ఉచిత విద్య, వైద్యం కచ్చితంగా సాధ్యమని స్పష్టం చేశారు.

### ఇంటర్ విద్యను తాకితే కుర్చీ ఊడుద్ది: మధుసూధన్ రెడ్డి

ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్ మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ సర్కార్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఫిన్లాండ్‌కు వెళ్లి అక్కడి విద్యారంగం పరిస్థితిని పరిశీలించే తీరిక ఉన్న ఉన్నతాధికారులకు, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగిందో తెలుసుకునే సోమరితనం పట్టడం లేదని విమర్శించారు. కాశ్మీర్ ఎన్ఐటీలోనూ 50 శాతం మంది విద్యార్థులు తెలుగు వారే ఉండటానికి ఇక్కడి ఇంటర్ విద్యా విధానమే కారణమని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇంటర్ వ్యవస్థ నచ్చడంతో ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా ఇక్కడ చదువుకునేందుకు వస్తుంటే, సీఎం రేవంత్ రెడ్డి దీన్ని పాఠశాల విద్యలో విలీనం చేయాలనుకోవడం సహేతుకంగా లేదన్నారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించినట్టే, సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఇంటికి పంపించేందుకు కుట్రలు జరుగుతున్నాయని మధుసూధన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ మాజీ ఛైర్మన్ ఆకునూరి మురళి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇచ్చిన సలహాలే జగన్‌ను ముంచాయని, తనకు తానే మేధావి అని చెప్పుకునే కొంతమంది ఇచ్చే ఇలాంటి సలహాలు ప్రభుత్వం పాటించొద్దని హితవు పలికారు. దివంగత ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో తెచ్చిన ఇంటర్ విద్య.. ఉన్నత విద్యకు మొదటి మెట్టు అని, కొఠారి సిఫారసులు, లోతైన విశ్లేషణ తర్వాతే దీన్ని దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చారని గుర్తుచేశారు. డ్రాప్ అవుట్లు తగ్గించేందుకే విలీనం చేస్తున్నామనేది వట్టి సాకు మాత్రమేనని కొట్టిపారేశారు. రాష్ట్రంలో 10 లక్షల మంది విద్యార్థులు, 20 లక్షల మంది తల్లిదండ్రులు, 6 వేల మంది బోధనా సిబ్బంది, 4 వేల మంది బోధనేతర సిబ్బందితో ప్రత్యేకంగా ఉండి అద్భుత ఫలితాలిస్తున్న ఈ వ్యవస్థను అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విలీన యోచనను విరమించుకోకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి 2034 వరకు సీఎంగా ఉంటానని ప్రచారం చేసుకుంటున్నారని, కానీ ఇంటర్ విద్యను ముట్టుకుంటే 2028 వరకు ఆయన సీఎంగా ఉంటారా అనేది కూడా అనుమానమేనని తీవ్రంగా స్పష్టం చేశారు. ఈ సదస్సులో జేఏసీ సెక్రటరీ జనరల్ కృష్ణకుమార్, కో ఛైర్మన్ కనకచంద్రం, నేతలు మాధవరావు, బలరాం జాదవ్,కవితకిరణ్, లక్ష్మీ, శివకుమార్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.




# ఒవైసీ సోదరులకు దేశభక్తి సర్టిఫికెట్లు ఇవ్వడం యావత్ దేశాన్ని అవమానించడమే

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం ఒవైసీ బ్రదర్స్ దేశభక్తులంటూ ప్రశంసలు కురిపించడం తీవ్ర ఆశ్చర్యం కలిగిస్తోందని, ఇది సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారు ధ్వజమెత్తారు. దేశభక్తులు అంటే ప్రధాని నరేంద్ర మోదీ గారు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు అని, అలాంటి మహోన్నత నాయకులతో ఒవైసీలను పోల్చడమే ఒక విడ్డూరమని ఎద్దేవా చేశారు.అసలు రేవంత్ రెడ్డి ఏ అర్హతను చూసి ఒవైసీ సోదరులకు దేశభక్తి సర్టిఫికెట్లు ఇస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. గతంలో 15 నిమిషాలు పోలీసులను పక్కకు జరిపితే ఈ దేశంలో ఎవరి పరిస్థితి ఎలా ఉంటుందో చూపిస్తామంటూ బెదిరింపులకు దిగినందుకా? లేక బహిరంగంగా పబ్లిక్‌లో మేము ఆవు మాంసం తింటాం, గోమాంసం బాగుంటుంది అంటూ మాట్లాడినందుకు మెచ్చుకుని దేశభక్తి సర్టిఫికెట్లు ఇస్తున్నారా? అసలు దేని కోసం వీళ్లను దేశభక్తులు అంటున్నారో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని, అసలు మీ దృష్టిలో దేశభక్తి అంటే ఏంటో, దేశభక్తికి సీమా రేఖ ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.దేశభక్తి అంటే దేశాన్ని ఒకటిగా కలిపే జాతీయ జెండాకు, జాతీయ గీతానికి, జాతీయ గేయానికి మర్యాద ఇవ్వడమని గుర్తుచేశారు. అసెంబ్లీలో ప్రతిష్టాత్మకమైన వందేమాతరం పాడుతుంటే ఒక్కరంటే ఒక్క మజ్లిస్ ఎమ్మెల్యే గానీ, ఒవైసీతో సహా ఎవ్వరూ కూడా వందేమాతరం కోసం నిలబడలేదని, మరి అలాంటి వాళ్లను చూసి దేశభక్తులు, పేట్రియాటిజం అనడం హాస్యాస్పదమన్నారు. రాహుల్ గాంధీకి పాకిస్తాన్, చైనాలపై ఎలాంటి పేట్రియాటిజం ఉందో, అదే పేట్రియాటిజం ఈ ఒవైసీలకు కూడా ఉందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారేమోనని విమర్శించారు. మోదీ గారికి, అమిత్ షా గారికి దేశభక్తి ఉందని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని, కానీ ఒవైసీలకు దేశభక్తి సర్టిఫికెట్లు ఇవ్వడం మాత్రం ఈ దేశంలో ప్రతి ఒక్కరినీ ఘోరంగా అవమానించడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా దేశభక్తి ఉంటే ముందుగా సభల్లో పూర్తిగా వందేమాతరం పాడి నిరూపించుకోవాలని, ఆ రోజే వాళ్లు కూడా దేశభక్తులు అవుతారని స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మెప్పు కోసం రేవంత్ రెడ్డి చేస్తున్న ఈ బుజ్జగింపు కామెంట్లను తెలంగాణ ప్రజలు తీవ్రంగా నిరసిస్తున్నారని హెచ్చరించారు.

# భారత కంపెనీతో రూ.769 కోట్ల ఆయుధ డీల్.. ఎస్తోనియా రక్షణమంత్రి రాజీనామా



ఆయుధాల ఒప్పందం విషయంలో బయటపడిన అవకతవకలు ఎస్తోనియా రక్షణ మంత్రి పదవికి ఎసరు తెచ్చాయి. రూ.768.50 కోట్లతో ఫిరంగి మందుగుండు సామగ్రి కొనుగోలుకు సంబంధించి తీవ్ర విమర్శలు వ్యక్తం కావడంతో హన్నో పెవ్కుర్ రాజీనామా చేశారు. ఈ డీల్‌కు సంబంధించి ఆడిట్‌లో తేలిన అక్రమాల ఆధారంగా నేర విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో హన్నో నైతిక బాధ్యత వహిస్తూ రక్షణమంత్రి పదవి నుంచి వైదొలిగారు. ఈ వివాదంలో భారత్‌కు చెందిన ఓ కంపెనీ కేంద్ర బిందువుగా మారడం గమనార్హం.రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌లో మందుగుండు సామగ్రి కొరత ఏర్పడింది. కీవ్ కోసం వాటిని సమీకరించేందుకు మరో ఐరోపా దేశం ఎస్తోనియా.. ఇటలీకి చెందిన డేటాసెల్ ఎస్ఆర్ఎల్ కంపెనీతో 2024లో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డేటాసెల్ కంపెనీని అదే ఏడాది ఆరంభంలో భారత్‌కు చెందిన నెకో డిఫెన్స్ కొనుగోలు చేసింది. ఈ మొత్తం ఒప్పందం విలువ 70 మిలియన్ల యూరోలు. ఐరోపా యూనియన్‌కు చెందిన యూరోపియన్ పీస్ ఫెసిలిటీ నుంచి వచ్చిన డబ్బును ఎస్తోనియా ఈ కంపెనీకి దశల వారీగా ముందుగానే చెల్లించింది.

### మందుగుండు అపరిమితంగా ఉంది: ట్రంప్

కొన్ని నెలల్లోనే ఈ మందుగుండు సామగ్రి ఉక్రెయిన్‌కు చేరుకుంటుందని అంతా భావించారు. కానీ, ఆయుధ సరఫరాలు పదేపదే ఆలస్యమయ్యాయి. 2025లో కొన్ని షెల్స్ డెలివరీ అందినా.. అవి పూర్తిగా లోపాలతో ఉన్నాయని ఎస్తోనియా ఆరోపించింది. దీంతో వాటిని ఉక్రెయిన్‌కు పంపించలేదని తెలిపింది. తాను చెల్లించిన డబ్బు తిరిగి పొందేందుకు ఎస్తోనియా ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే, ఈ ఆరోపణలను డేటాసెల్ కంపెనీ తిప్పికొట్టింది. తాము చాలావరకు డెలివరీలు అందించామని, ఒప్పందం గడువు ముగియడానికి ముందే 59 మిలియన్ యూరోల విలువైన మందుగుండు సామగ్రిని సరఫరా చేశామని వెల్లడించింది. అలాగే నాణ్యతా సమస్యల కారణంగానే ఒప్పందం రద్దు చేసుకున్నారన్న వాదనలను ఖండించింది. ఈ వ్యవహారం నేపథ్యంలో ఎస్తోనియాపై డేటాసెల్ కంపెనీ దావా వేసింది. ఈ నేపథ్యంలోనే ఎస్తోనియా రక్షణ నిధుల నిర్వహణ, సైనిక కొనుగోళ్లకు సంబంధించిన ఆడిట్ చేపట్టగా అవకతవకలు బయటపడ్డాయి. దీనిపై విమర్శలు రావడంతో రక్షణ మంత్రి రాజీనామా చేశారు. ఈ డీల్‌కు చెల్లించిన డబ్బులు ఐరోపా యూనియన్‌కు తిరిగిరాకపోతే.. దీనికి రష్యాతో సరిహద్దు ఉంది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆ దేశంలో కూడా భద్రతాపరమైన ఆందోళనలు తలెత్తాయి. అలాగే ఉక్రెయిన్‌కు ఎస్తోనియా కీలక మద్దతుదారుగా ఉంది.



# INDEPENDENT DUPLEX HOUSE FOR SALE

## REGISTRATION COLONY, YAPRAL

VERY CLOSE TO INDUS SCHOOL

PEACEFUL LOCALITY
PRIME LOCATION




### INDICATIVE PRESENT MARKET VALUE

₹1.70 Cr – 1.72 Cr*

(Negotiable)

*Indicative estimate based on May 2026 market trends, property size, location advantage & comparable sales in Yapral area. Final value subject to verification.

### PROPERTY DETAILS

- Plot Area: 152 Sqyds (Approx.)
- Built-up Area: 2350 Sqft (Approx.)
- Facing: North East
- Road Width: 40 Feet
- Age of Property: 7 Years
- Vasthu Compliant | Clear Title

### HOME FEATURES

- Duplex Independent House
- 3 Bedrooms
- 3 Bathrooms
- Spacious Hall & Living Area
- Modular Kitchen
- Pooja Room
- Facing Garden
- North East Facing
- Fully Furnished
- Vasthu Compliant
- Good Ventilation & Natural Light

### HIGHLIGHTS OF BUYING IN YAPRAL REGISTRATION COLONY

- Very close to Indus School
- Peaceful & Well Developed Locality
- 40 Feet Wide Roads
- Excellent Connectivity
- Close to Schools, Colleges, Hospitals, Markets & Banks
- Easy Access to ORR, ECIL, Kushaiguda, Secunderabad
- Surrounded by Good Residential Neighborhood
- High Rental Demand Area
- Clear Title & Ready to Move In
- Future Growth & Investment Potential

### NEARBY & CONNECTIVITY

- Indus School – 2 mins
- Yapral Main Road – 3 mins
- Kushaiguda Market – 5 mins
- ECIL X Roads – 8 mins
- ORR (Medchal Exit) – 10 mins
- Secunderabad – 20 mins



A PERFECT HOME FOR YOUR FAMILY

LIVE IN PEACE. INVEST IN VALUE.

### WHY THIS PROPERTY?

- Prime Location
- Peaceful & Secure Colony
- All Basic Amenities Nearby
- Ideal for Self Use or Investment
- Good Appreciation Potential

SITE VISIT ANYTIME BY PRIOR APPOINTMENT

CONTACT ASHWIN 98491 94366

FOR PURCHASE ENQUIRIES & SITE VISIT

CLEAR TITLE | LEGAL VERIFICATION | SAFE INVESTMENT | BEST VALUE FOR MONEY

REGISTRATION COLONY, YAPRAL – A PRIME, PEACEFUL & WELL CONNECTED LOCALITY


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com